# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 15 జూన్ 2024 | సంపుటి: 17 | సంచిక: 42 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:47 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు, చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## జూలై 7నుంచి ఆషాఢ బోనాలు

### గోల్కొండ ఉత్సవాలతో ప్రారంభం

హైదరాబాద్,జూన్ 14: ఏటా జరిగే ఆషాఢ బోనాలు జూలై7న ప్రారంభం కానున్నాయి. గోల్కొండ బోనాలతో బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రతీ సంవత్సరం ఆషాఢ మాసంలో అమావాస్య తర్వాత వచ్చే గురువారం లేదా ఆదివారం గోల్కొండ కోటపై గల శ్రీ ఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో బోనాల ఉత్సవాలు



మిగతా 2లో..

## జూలై6న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

**భారీగా ఏర్పాట్లు చేస్తున్న ఆలయ అధికారులు**

హైదరాబాద్,జూన్ 14: బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం జూలై 9న వైభవంగా జరుగనుంది. వీటిని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు.



మిగతా 2లో..



# ఉక్రెయిన్ వివాదంపై శాంతియుత పరిష్కారం

### అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ

### ఇటలీలో బిజీగా ప్రధాని మోడీ

### పలు దేశాధినేతలతో వరుస భేటీలు



న్యూఢిల్లీ,జూన్14: ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కార మార్గానికి భారత్ తన శక్తి మేరకు అన్ని విధాలా ప్రయత్నిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. శాంతికి 'సంభాషణ , దౌత్యం' మాత్రమే మార్గమని శుక్రవారం ఉక్రేనియన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్ స్కీ కి ప్రధాని నరేంద్ర మోడీ తెలియజేశారు. ఇటలీలోని అపులియా ప్రాంతంలో జి-7

మిగతా 12లో..

## మూడు నెలల ఎత్తిపోతలకు ఇన్నివేల కోట్లు ఖర్చా

**గోదావరిలో నీరుండగా ప్రాణహితలో ఎందుకు ప్రాజెక్ట్**

**కాళేశ్వరంపై జస్టిస్ పిసి ఘోష్ సూటి ప్రశ్నలు**

హైదరాబాద్,జూన్14: మూడు నెలల వరద నీరు ఎత్తిపోయడానికి ఇంత ఖర్చు అవసరమా..? అని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు.జలసౌధలో కాళేశ్వరంపై ఆయన పలువురు ఇంజినీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను కమిషన్ ప్రశ్నించింది. గోదావరిలో నీళ్లుండగా ప్రాణహిత నుంచి ఎత్తిపోయాల్సిన అవసరం ఏమొచ్చిందని

మిగతా 12లో..



# విద్యుత్ కొనుగోళ్లపై నోటీసులు

### నేటితో ముగియనున్న గడువు

### కేసీఆర్ వివరణపై సర్వత్రా ఉత్కంఠ

హైదరాబాద్,జూన్ 14: తెలంగాణలో విద్యుత్ కొనుగోలు,కొత్త ప్రాజెక్టుల నిర్మాణ టెండర్లపై ఎల్ నరసింహారెడ్డి కమిషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ సీఎం కేసీఆర్ ను వివరణ కోరింది. దీంతో ఆయన నిర్ణయంపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందే కేసీఆర్‌కు కమిషన్ నోటీస్ జారీ చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున జులై 30వ తేదీ వరకు వివరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే కమిషన్ మాత్రం జూన్ 15వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఈ గడువు శనివారంతో ముగియనుండంతో కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారో అన్న విషయం హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు న్యాయ నిపుణులతో కేసీఆర్ సంప్రదింపులు జరుపుతున్నారు. లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు కేసీఆర్ తర్జన భర్జన పడుతున్నట్లు సమాచారం. గడువులోగా ఆయన నుంచి సమాధానం

మిగతా 12లో..



### అనవసర, భావోద్వేగ వాదనలు

# చేయొద్దు

### జూలై 8న అన్నీ కలిపి విచారిస్తామన్న ధర్మాసనం

### నీట్ అవకతవకలపై సిబిఐ విచారణ

### సుప్రీంలో మరో పిటిషన్ దాఖలు

న్యూఢిల్లీ,జూన్14: ఎంబీబీఎస్, బీడీఎస్.. ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్)- యూజీ 2024పై పెద్ద ఎత్తున వివాదం చెలరేగిన క్రమంలో, దీనిపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. నీట్ పరీక్షలో పేపర్ లీక్, ఇతర అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలని పిటిషనర్ అభ్యర్థించారు. ఈ విచారణ సందర్భంగా కోటా ఆత్మహత్యల ప్రస్తావన తీసుకురాగా.. సర్వోన్నత న్యాయస్థానం సున్నితంగా మందలించింది. నీట్ పరీక్షలో అక్రమాల ఆరోపణలపై

మిగతా 2లో..



## నీట్ అక్రమాలపై మోడీ మౌనం

**అవకతవకలు జరిగితే విచారణ జరపరా?**

**మరోమారు విరుచుకుపడ్డ కాంగ్రెస్**

న్యూఢిల్లీ,జూన్14: దేశంలో వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్-యూజీ 2024 'పై పెద్దఎత్తున వివాదం చెలరేగుతున్న వేళ..కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా దీనిపై కాంగ్రెస్ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఈ వ్యవహారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఫోరెన్సిక్ విచారణెళి.. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడుతుందని ఉద్ఘాటించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీల ద్వారా మోదీ ప్రభుత్వం నీట్ కుంభకోణాన్ని కప్పిపుచ్చడం ప్రారంభించిందని

మిగతా 2లో..

## ఆధార్ అప్‌డేట్‌కు మరో మూడు నెలల గడువు

**గడువును పొడిగించిన ఉడాయ్**

హైదరాబాద్,జూన్14: ఆధార్‌ను వినియోగదారులు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి గడువును మరో మూడు నెలల వరకూ పొడిగిస్తున్నట్లు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఉడాయ్) ప్రకటించింది. గతంలో ఇచ్చిన గడువు శుక్రవారం నాటికి ముగియడంతో ఈ తుది తేదీని మరో 3 నెలలు

మిగతా 2లో..



## నిజమైన సేవకుడు అహంకారంతో ఉండడు

### ఎవరికీ ఎటువంటి హాని తలపెట్టడు

### మోహన్ భగవత్ వ్యాఖ్యలు తీవ్ర సంచలనం

### కలకలం రేపుతున్న మోహన్ భగవత్ వ్యాఖ్యలు

### నేడు ఆర్ఎస్ఎస్ చీఫ్‌తో యూపి సిఎం యోగి భేటీ



న్యూఢిల్లీ,జూన్14: సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. నిజమైన సేవకుడు అహంకారంతో ఉండడు. ఎవరికీ ఎటువంటి హాని తలపెట్టడంటూ ఆయన పేర్కొన్నారు.

మిగతా 12లో..

## తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్14: తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ వాకాటి కరుణ ఇద్దరూ కలిసి శుక్రవారం నాడు ఫలితాలను విడుదల చేశారు. అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్ టికెట్ నెంబర్, బర్త్ డేట్ ఆధారంగా అధికారిక వెబ్ సైట్ లో ఫలితాలను తెలుసుకోవచ్చు.

మిగతా 12లో..




## జమిలి ఎన్నికలపై కేంద్రం దృష్టి

### త్వరలోనే కేబినెట్ ముందుకు కోవింద్ నివేదిక

న్యూఢిల్లీ,జూన్14: ఒకే దేశం.. ఒకే ఎన్నికలు సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ ఇచ్చిన నివేదిక త్వరలోనే కేంద్ర క్యాబినెట్ ముందుకు రానుంది. ఇందు కోసం కేంద్ర న్యాయశాఖ సంసిద్ధమవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 100 రోజుల అజెండాలో భాగంగా దీన్ని సాధ్యమైనంత తొందరగా క్యాబినెట్ ముందు

మిగతా 2లో..

# దిద్దుబాటు చర్యలు



**తెలుగు పాఠ్యపుస్తకాల్లో ముందుమాట**

**తప్పులపై సర్కార్ దిద్దుబాటు చర్యలు**

**ఇద్దరు అధికారులపై వేటు వేసిన ప్రభుత్వం**

**పుస్తకాలను తిరిగి ముద్రించడం లేదు**

**ముందుమాట పేజీ మాత్రమే మార్పు**

**కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వివరణ**

హైదరాబాద్,జూన్14: తెలుగు పాఠ్యపుస్తకం ముందు మాటలో తప్పులపై ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం డైరెక్టర్ శ్రీనివాసచారి, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రాధారెడ్డిపై చర్యలకు ఆదేశించింది. పాఠ్యపుస్తకాల బాధ్యతల నుంచి శ్రీనివాసచారి, రాధారెడ్డిని తొలగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌గా పాఠశాల విద్య అదనపు డైరెక్టర్ రమేశ్‌కు బాధ్యతలు

మిగతా 2లో..

# 5 నెలల్లోనే ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

### పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ వెల్లడి
- తరుణ్ చుగ్ తో బండి సంజయ్ భేటీ
- రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చ
- సంజయ్ కు పలువురు ప్రజాప్రతినిధుల అభినందనలు



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ ను కలిశారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం బండి సంజయ్ తొలిసారిగా తరుణ్ చుగ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజయ్ కు శుభాకాంక్షలు తెలిపిన తరుణ్ చుగ్ ఆయనతో అరగంటకుపైగా ముచ్చటించారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ ఆ శాఖకు మంచి పేరు తీసుకురావడంతోపాటు ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేస్తారనే

మిగతా 12లో..

## కువైట్‌లో మరణించిన వారి మృతదేహాలు తరలింపు

### కేరళకు చేరుకున్న 45మంది భౌతిక కాయాలు

కొచ్చి,జూన్14: కువైట్‌లోని అల్ మంగాఫ్‌లో బుధవారం జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 49 మంది కార్మికులు మరణించిన సంగతి తెలిసిందే. వారిలో 45 మందిని భారతీయులుగా గుర్తించారు. ఇప్పుడు ఆ మృతదేహాలను వాయుసేన విమానంలో కేరళలోని కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి తీసుకువచ్చారు. శుక్రవారం ఉదయం ఆ విమానం భారత్‌కు చేరుకుంటుందన్న సమాచారంతో

మిగతా 12లో..



# ప్రైవేట్ స్కూళ్ల బెడద పోవాలన్నదే ధ్యేయం

### విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చేస్తాం

### బడిబాట కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ,జూన్14: రాబోయే నాలుగున్నరేళ్లలో తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు.ప్రైవేట్ స్కూళ్లను మూసివేసి.. ప్రభుత్వ పాఠశాలలన్నీ తెరుచుకోవాలనేది తమ ప్రభుత్వ నినాదమని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పంప్ హౌస్, ప్రాజెక్టు రిజర్వాయర్‌ను పరిశీలించారు. నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు.



మిగతా 2లో..

# సంపాదకీయం

## అవినీతి నేతలను బోనులో నిలబెట్టాల్సిందే !

తెలంగాణలో 700 కోట్ల గొర్రెల పంపిణీ స్కామ్ వ్యవహారం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. ఇడి రంగంలోకి దిగుతుందన్న వార్తల నేపథ్యంలో గత కెసిఆర్ పాలన ఎంత అధ్వాన్నంగా,అక్రమంగా, అవినీతిమయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మసిపూసి మారేడుకాయ చేసి, తెలంగాణ ధనిక రాష్ట్రం అంటూ ప్రగల్భాలు పలికిన కెసిఆర్, ఆయన అనుచరగణం అవినీతి వ్యవహారాలపై కుక్కిన పేనుల్లా ఉన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లు, గొర్రెల పంపిణీ ఇలా అనేక పథకాలన్నీ అవినీతికి ఆలవాలంగా ఉన్నాయి. ఇక ఫోన్ ట్యాపింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇలాంటివే రేపురేపు ఎపిలోనూ బయట పడతాయి. రాష్ట్రాలను అప్పులపాలు చేయడంలో కెసిఆర్, జగన్ పోటీపడ్డారు. అవినీతిలోనూ పోటీ పడ్డారు. ఈ రాష్ట్రం ఏమైతే నాకేందన్న ధోరణిలో కెసిఆర్, జగన్ వ్యవహరించిన తీరు క్షంతవ్యం కాదు. ఇలాంటి అవినీతిపరులను ఊచలు లెక్కపెట్టేలా చేయాల్సిందే. ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి కారణంగానే రాష్ట్రాలు అభివృద్ది చెందడం లేదు. మోడీ నియంతృత్వ పాలన అంటూ విమర్శలు చేస్తున్న నేతలు ఎవరు కూడా మోడీ ముందు నిలబడి గట్టిగా నిలదీయలేకపోతున్నారు. సమస్యలపై పోరాడలేక పోతున్నారు. ఉమ్మడిగా పోరాడాలన్న సంకల్పం ఎలాగూ లేదు..కనీసం ఉమ్మడి కార్యాచరణకు కూడా విపక్షాలు కలసి రాలేక పోతున్నాయి. ప్రాంతీయ పార్టీల నేతలు తమ రాష్ట్రాల్లో అనేక అవినీతి, అక్రమాల్లో కూరుకుని పోయారు. పాలన చేపట్టిన ప్రతి రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీల అధినేతలు అవినీతి ఊబిలో కూరుకుపోయారు. ఇదే అదనుగా మోడీ ద్వయం ఈ పార్టీల ను చెడుగుడు ఆడేస్తుస్తున్నది. అందుకే మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ మోడీని నేతగా ప్రజలు గుర్తించారు. ప్రత్యమ్నాయం లేదన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవినీతిలో కూరుకుపోని రాష్ట్రం లేదు.అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచి వచ్చి ఆప్ నేతలు కూడా అవినీతిలో కూరుకు పోయారు. అరవింద్ కేజ్రీవాల్ సైతం లిక్కర్ స్కామ్‌లో ఇరుకున్నారు. ఇక కెసిఆర్ కూతురు కవిత గురించి చెప్పాల్సిన పనిలేదు. బెంగాల్‌లో మమతా బెనర్జీ పార్టీ నేతలపైనా అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. వీరంతా కలిసి కాంగ్రెస్‌తో జతకట్టి ఇండియా కూటమిగా వచ్చినా ప్రజలను అంతగా ప్రభావితం చేయలేక పోయారు. ఈ కారణంగానే ప్రాంతీయ పార్టీల నేతలు కేంద్రాన్ని గట్టిగా నిలదీయలేక పోతున్నారు. కేవలం వారున్నచోటనే కూర్చుని విమర్శలు చేస్తున్నారు. తెలంగాణలో కెసిఆర్ విమర్శలు లేదా ఆరోపణలు తెలంగాణ దాటి రాలేకపోతున్నాయి. ఎపిలో జగన్ అవినీతి అక్రమాలతో విసుగెత్తిన జనం మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేశారు. ఒకప్పుడు జాతీయ పార్టీలకు సవాలుగా నిలిచిన ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు ప్రాంతీయ అస్తిత్వం కాపాడు కునే ప్రయత్నంలో ఉన్నాయి. నాయకులలో అధికార కాంక్ష పెరిగిపోవడం కారణంగా సొంత రాష్ట్రం వదిలి రావడం లేదు. అవినీతి కోసం నానా గడ్డీ కరుస్తున్నారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టిన తరవాత ప్రతిపక్ష రాజకీయాలకు ఉమ్మడి ఎపి కేంద్ర బిందువుగా ఉండేది. ఆనాటి కాంగ్రెస్ పార్టీ నియంతృత్వ విధానాలపై తెలుగుదేశం అలుపెరగని పోరాటం చేసింది. ఎన్టీ రామారావు తరవాత చంద్రబాబు నాయుడు జాతీయ స్థాయిలో ప్రతిపక్ష రాజకీయాలలో కీలక పాత్ర పోషించారు. అదే చంద్రబాబు ఇప్పుడు ఢిల్లీలో మళ్లీ కొంత కీలకంగా మారారు. తెలంగాణలో భారత రాష్ట్ర సమితిని ప్రారంభించిన కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని ప్రకటించినా.. ఆయన తెలంగాణ దాటి రాజకీయాలు చేయలేకపోయారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయంతో ఇక పార్టీ మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. దీనికితోడు పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నా..జాతీయ రాజకీయాలపై ఎప్పుడూ ఆసక్తి చూపలేదు. రాష్ట్రంలో అవినీతి కార్యక్రమాల్లో బిజీగా ఉన్న కారణంగా ఘోరంగా ఓడిపోక తప్పలేదు. అలాగే తనకున్న అవితీతి అక్రమ కేసుల బలహీనతల కారణంగా బిజెపిని ఏనాడూ ఎదరించే సాహసం చేయలేదు. మరో ప్రాంతీయ పార్టీ అధినేత చంద్రబాబు అధికారంలోకి వచ్చినా.. ఇప్పుడు ఎన్‌డిఎలో ఉండడంతో మోడీకి వ్యతిరేకంగా నిలదీసే ధైర్యం చేయలేదు. మళ్లీ అధికారం దక్కించుకోవడంతో ఎపిని గట్టెక్కించేందుకు నానా తంటాలు పడకతప్పదు. తమకున్న పరిధి రీత్యా ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీని జగన్ లేదా కెసిఆర్ ఎదిరించలేని పరిస్థితిలో ఉన్నారు. నైతికంగా బలహీన పడటం వల్లనే కేంద్ర అధికారానికి దాసోహం అనాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిన్న మొన్నటి వరకు కేంద్ర ప్రభుత్వంపై కాలు దువ్విన కేసీఆర్, కవిత లిక్కర్ స్కామ్ తరవాత పరిస్థితిలో మార్పు కనిపిస్తోంది. జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలను ఏకం చేస్తానంటూ వివిధ రాష్ట్రాలలో పర్యటించి, హడావిడి చేసిన కెసిఆర్ సార్వత్రిక ఎన్నికల ముందు చతికిల పడ్డారు. దీంతో ఆయనను ఎవరు కూడా నమ్మలేని స్థితికి వచ్చారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కవిత పీకల్లోతు ఇరుక్కున్నాక..ఇప్పుడు బయటపడుతున్న అవినీతి వ్యవహారాల తో కెసిఆర్ రాజకీయంగా సమాధి అయినట్లే. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో బిజెపిని ఎదురించడానికి సాహసించే నాయకులు కానరావడం లేదు. చంద్రబాబు అయితే కేవలం ఇప్పుడు ఎపికి పరిమితం అయ్యారు.ఇక మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, అరవింద్ కేజ్రీవాల్‌లు సైతం మోడీని ఎదిరించలేక చతికిల పడ్డారు. ఇలా ఒక్కో రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీల నేతలు అవినీతిలో కూరుకు పోవడమే దీనికి కారణం. వీరంతా కలిసినా ప్రత్యమ్నాయం సృష్టించలేరని ప్రజలకు కూడా తెలిసిపోయింది. అందుకే మోడీకి ప్రత్యామ్నాయ నేత లేన్న భావనలో ప్రజలు కూడా ఉన్నారు. కాంగ్రెస్‌లో కూడా కుటుంబ రాజకీయాలు మరింత జోరుగా చర్చకు వస్తున్నాయి. ప్రియాంక కూడా రాజకీయ అరంగేట్రానికి రంగం సిద్దం అంటోంది. అధ్యక్షుడిగా ఉన్న మల్లికార్జున ఖర్గే నామమాత్రంగా ఉన్నారు. మొత్తంగా ప్రాంతీయ పార్టీల అవినీతి కారణంగా దేశం కూడా కుంటుపడుతోంది. ఇలాంటి అవినీతి నేతలను బోనులో నిలబెట్టేలా సత్వర చర్యలకు వీలు కలిగించే చట్టాలు రావాలి. లోక్‌పాల్ డిమాండ్ సాకారం కావాలి.అవినీతి కేసుల్లో ఏడాదిలోపే దర్యాప్తు పూర్తి చేయించి, శిక్షలు పడేలా చేస్తేనే మంచిది.

## ఆధార్ అప్‌డేట్‌కు మరో మూడు నెలల గడువు

మొదటిపేజీ తరువాయి..

పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ఉడాయ్ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించింది. పెరిగిన గడువు ప్రకారం దేశంలోని ప్రజలు తమ ఆధార్ కార్డులోని వివరాలను 14 సెప్టెంబరు 2024 వరకూ ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు.ఆధార్ గుర్తింపు కార్డుల్లో చాలా ముఖ్యమైన డాక్యుమెంట్ కావడంతో బ్యాంకు ఖాతా ప్రారంభించడం దగ్గర నుండి వృద్ధాప్య పింఛను వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్దిదారుడిగా గుర్తించేంత వరకూ ఉపయోగపడుతోంది. అలాగ్ బస్ టిక్కెట్ బుకింగ్ నుండి ఎయిర్ బస్ టిక్కెట్ వరకూ, పాఠశాలల్లో అడ్మిషన్ల నుండి పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగంలో చేరేంత వరకూ ఆధార్ కీలకంగా మారింది. జననం నుండి



మరణం వరకూ ప్రతీ దశలోనూ, ప్రతి విషయానికీ ఆధార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది. ఒక విధంగా చెప్పాలంటే ఆధార్ కార్డు అనేది ఒక వ్యక్తికి జాతక చక్రంగా మారింది. దీనిలో ఆ వ్యక్తి పేరు, జండర్, చిరునామా, వయస్సు, ఐరిష్, బయోమెట్రిక్ సమాచారం పూర్తిగా నిక్షిప్తమై ఉంది. ఆధార్‌కు ఉన్న ప్రాముఖ్యత కారణంగా, దానిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం ఎంతో ముఖ్యం. వ్యక్తిగత వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోకపోతే సదరు వ్యక్తి జాతకమే మారిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం నుండి ప్రైవేటు సంస్థల వరకూ ఎటువంటి ప్రయోజనం పొందాలన్నా ఆధార్ అవసరం. అలాగే ఆధార్ అప్‌డేట్ కూడా అందే అవసరం. ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలు దాటి ఉంటే అలాంటి వ్యక్తులంతా వీలైనంత త్వరగా వివరాలను అప్‌డేట్ చేయాలని పౌరులందరికీ ఉడాయ్ సూచించింది. వివరాలను నవీకరించడానికి అసరమైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆధార్ ఉచితంగా అప్‌డేట్ చేసే సదుపాయం ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. ఒకవేళ ఆధార్ కేంద్రానికి వెళ్ళి వివరాలను నవీకరించుకోవాలంటే అందుకు కొంత ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.



## అనవసర, భావోద్వేగ వాదనలు చేయొద్దు

మొదటిపేజీ తరువాయి..

సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ శుక్రవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన ఓ న్యాయవాది.. రాజస్థాన్‌లోని కోటా నగరంలో విద్యార్థుల వరుస ఆత్మహత్యల అంశాన్ని ప్రస్తావించారు. దీనికి ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేసింది. కోటాలో ఆత్మహత్యలకు నీట్ యూజీ 2024 ఫలితాలతో సంబంధం లేదు. ఇలాంటి అనవసర, భావోద్వేగ వాదనలు ఇక్కడ చేయొద్దని సూచించింది. అనంతరం ఈ పిటిషన్‌పై రెండు వారాల్లోగా తమ స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి సుప్రీం నోటీసులు జారీ చేసింది. వీటితో పాటు సీబీఐ, బిహార్ ప్రభుత్వానికి కూడా ధర్మాసనం నోటీసులిచ్చింది. దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్షకు సంబంధించి దాఖలైన ఇతర పెండింగ్ పిటిషన్లతో కలిపి దీన్ని విచారిస్తామని స్పష్టం చేసింది. బిహార్‌లో నీట్ ప్రశ్నాపత్నం లీకైనట్లు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే.ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే 1563 మంది విద్యార్థులకు కేటాయించిన గ్రేస్ మార్కులను రద్దు చేస్తున్నట్లు కేంద్రం సుప్రీంకోర్టు తెలిపింది. 2019 నుంచి ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఏకంగా 67 మందికి 720కి 720 మార్కులు రావడం, టాపర్లుగా నిలవడంతో నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు మొదలయ్యాయి. ఇప్పటివరకు నీట్ యూజీలో ఒక్కసారి కూడా ముగ్గురికి మించి టాపర్లు లేరు. 2019, 2020లో ఒక్కొక్కరు చొప్పున టాపర్లుగా నిలిచారు. 2021లో ముగ్గురు, 2022లో ఒక్కరు, 2023లో ఇద్దరు టాప్ స్కోరు సాధించారు. కానీ, ఈసారి అసాధారణ రీతిలో 67 మంది టాపర్లుగా నిలవడం, వీరిలో హర్యానాలో ఒకే సెంటర్‌లో పరీక్ష రాసిన ఆరుగురు ఉన్నారనే వార్తలు రావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అనుమానాలు మొదలయ్యాయి. ఈ అంశంపై విద్యార్థులు దేశవ్యాప్తంగా పలు చోట్ల ఆందోళనలు చేపట్టారు.

## ప్రైవేట్ స్కూళ్ల బెడద పోవాలన్నదే ధ్యేయం

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రికి పూర్ణ కుంభంతో అధికార యంత్రాంగం స్వాగతం పలికారు. బ్రాహ్మణ వెల్లంల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కను నాటి విద్యార్థులతో మంత్రి చాలా గొప్పదని అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని చెప్పారు. విద్యార్థులు పెద్దపెద్ద కలలు కని సాకారం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అనంతరం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును మంత్రి సందర్శించారు. వచ్చే నాలుగు నెలల్లో



కోమటిరెడ్డి అక్షరాభ్యాసం చేయించారు. మంత్రితో పాటు ఎమ్మెల్యే వేముల వీరేశం, కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 10 ఏళ్లయిందని.. అసలైన రాష్ట్రం డిసెంబర్ 3న తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే వచ్చిందని చెప్పారు. విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించిదని అన్నారు. ఊరశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యా వ్యవస్థను పటిష్ట పరచడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. వచ్చే మూడేళ్లలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తామని ఉద్ఘాటించారు. మాజీమంత్రి మల్లారెడ్డి అనురాగ్, గురునానక్ యూనివర్సిటీల పేరుతో దోచుకుంటున్నారని ఆరోపణలు చేశారు. ఈ పాఠశాలలోనే ఏడోతరగతి వరకు తాను చదివానని... తల్లిదండ్రుల తర్వాత పుట్టిన ఊరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకొచ్చి ప్రాజెక్టను ప్రారంభించుకుందామని తెలిపారు. డిసెంబర్ లోపు ఈ ప్రాజెక్టులో పూర్తిగా నీళ్లు నింపుతామని అన్నారు. ఇక్కడి చెరువు వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. నార్కట్‌పల్లి డిపోనకు మరో వారం రోజుల్లో 20 కొత్త బస్సులు రాబోతున్నాయని చెప్పారు. మూడు -నాలుగేళ్లలో మూసీ నదిని సుందరీకరిస్తామని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు ప్రగతి భవన్, ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని విమర్శించారు. కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు, విద్య గురించి కేసీఆర్ తన పాలనలో ఏనాడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. దక్షిణ తెలంగాణను కేసీఆర్ చిన్నచూపు చూశారని.. అందుకు నిదర్శనమే మొన్నటి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## నీట్ అక్రమాలపై మోడీ మౌనం

మొదటిపేజీ తరువాయి..

ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ కానప్పుడు.. బిహార్‌లో పేపర్ లీక్ పేరిట 13 మందిని ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. గుజరాత్‌లోని గోధ్రాలో చీటింగ్ రాకెట్ గుట్టురట్టు కాలేదా? మోదీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తోందా? దాదాపు 24 లక్షల మంది యువత ఆకాంక్షలను తుంగలో తొక్కింది. ఎన్‌టీఏను దుర్వినియోగం చేసింది. మార్కులు, ర్యాంకులను భారీగా రిగ్గింగ్ చేసింది. దీంతో రిజర్వ్‌డ్ సీట్లకు కటాఫ్ కూడా పెరిగింది. మెరిట్ విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాలు పొందకుండా చేసేందుకే కేంద్రం ఈ ఆటలాడినట్లు కనిపిస్తోందని ఖర్గే ఆరోపించారు. మోదీ పాలనలో 'నీట్' కూడా చీట్ లా కనిపిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ విమర్శించారు. నీట్ వ్యవహారం.. 'వ్యాపమ్ 2.0' అని పార్టీ మీడియా ఇన్‌ఛార్జి పవన్ ఖేడా విమర్శలు చేశారు. ఈ వ్యవహారంలో నిరసనలు, కోర్టు కేసులు, విద్యార్థుల ఆగ్రహాన్ని ప్రేరేపిత చర్యలుగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారని ఆరోపిస్తూ.. ఇది 24 లక్షల మంది ఆశావహుల పుండుపై కారం చల్లినట్లే ఉందని, వారి భవిష్యత్తును భాజపా నాశనం చేస్తోందని విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో ఉన్నప్పుడు ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఇదిలాఉండగా.. 2013లో మధ్యప్రదేశ్‌ను వ్యాపమ్ కుంభకోణం కుదిపేసింది. ఉద్యోగ నియామకాల్లో బయటపడిన మోసాలు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపాయి.

## దిద్దుబాటు చర్యలు

మొదటిపేజీ తరువాయి..

అప్పగించారు. టీఆర్ఈఐఎస్ కార్యదర్శి రమణ కుమార్‌కి ముద్రణ సేవల విభాగం డైరెక్టర్‌గా బాధ్యతలు కేటాయించారు. తెలంగాణలో ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసిన తెలుగు వాచకం పాఠ్య పుస్తకాలను వెనక్కి తీసుకోనున్నారు. పంపిణీ చేయని వాటిని పిల్లలకు ఇవ్వకుండా



నిలిపివేశారు. 24 లక్షల పుస్తకాల్లోని ముందుమాటలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, అధికారుల పేర్లను ముద్రించారు. ఏళ్ల క్రితం నాటి ముందుమాటలో మార్పులు చేయకుండా రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎస్‌సీఈఆర్‌టీ) అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారు. బుధవారం పుస్తకాలను విద్యార్థులకు అందజేస్తున్న సమయంలో ముందుమాటలోని తప్పులను చాలాచోట్ల ఉపాధ్యాయులు గుర్తించి విద్యాశాఖ దృష్టికి తీసుకొచ్చారు. తొలుత ఆ పేజీని చించేయాలని ఆదేశించిన అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఆ పేజీని తొలిగిస్తే దాని వెనుకున్న వందేమాతరం, జాతీయ గీతం, ప్రతిజ్ఞ లేకుండా పోతాయి. అప్పుడు మరిన్ని విమర్శలు వస్తాయని భావించారు. దాంతో పిల్లలకిచ్చిన, ఇవ్వని పుస్తకాలన్నీ వెనక్కి తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన డీఈఓలను ఆదేశించారు. వాటిని మండల వనరుల కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఆ పేజీ మొత్తం కనిపించకుండా స్టిక్కర్ వేసి అందజేయనున్నారు. తెలుగు వర్క్ బుక్స్‌నూ వెనక్కి తీసుకుంటున్నారు. పాఠ్యపుస్తకాల వివాదంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వివరణ ఇచ్చారు. కేవలం ముందుమాట పేజీ మార్చి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పుస్తకాలను మళ్లీ ముద్రిస్తున్నామనే ప్రచారంలో నిజం లేదన్నారు. దీనివల్ల ప్రభుత్వంపై ఎలాంటి భారం పడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు తప్పుడు సమాచారం వెళ్లకూడదనే ఈ రకమైన నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలోని విద్యార్థులకు అందజేసిన పాఠ్యపుస్తకాల్లో ముద్రితమైన మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, కడియం శ్రీహరి పేర్లను తొలగించాలని తాజాగా సర్కారు నిర్ణయించింది. ఈ పేర్లున్న పేజీపై మరో పేజీని అతికించి ఇవ్వాలని ఆదేశాలిచ్చింది. గమ్ స్టిక్కర్లు ఉన్న పేజీని ఆ పేజీపై అతికించనున్నట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. గతంలో ఇలాగే పొరపాటు జరిగినప్పుడు పేజీని అతికించామని, ఇప్పుడు అలాగే చేయనున్నట్టు ఆయా వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్రంలో 1 నుంచి 10వ తరగతుల్లోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేసిన విషయం తెలిసిందే. దాదాపు ఈ పుస్తకాల సంఖ్య 25లక్షల వరకు ఉంటుంది.ఈ పుస్తకాల్లోని ముందుమాట లో కేసీఆర్ సహా మాజీ మంత్రుల పేర్లను ప్రస్తావించారు. ఈ విషయం సోషల్‌మీడియాలో రావడంతో ఏదో తప్పు జరిగిందన్నట్టుగా పాఠశాల విద్యాశాఖ ఆగమేఘాల మీద ఆయా పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ఆదేశించింది. అన్ని పాఠ్యపుస్తకాలను వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. పుస్తకాలను ఎమ్మార్సీలో అందజేయాలని, ఎంఈవోలు వాటిని జిల్లా పుస్తకాల గోడౌన్‌లో వాపస్ చేయాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నది. ఇది అత్యంత ముఖ్యమైన అంశమని ప్రస్తావించింది. కొన్ని ప్రాంతాల్లో ఆయా పేజీని చింపివేయాలని మంగళవారం మౌఖిక ఆదేశాలిచ్చారు. ఇదే పేజీ వెనక వందేమాతరం, జనగణమన లుండటం, వాటిని అవమానం జరుగుతుందన్న అభ్యంతరాలు టీచర్ల నుంచి రావడంతో ఆఖరుకు పేజీని అతికించాలని నిర్ణయించారు.

## జూలై 7నుంచి ఆషాఢ బోనాలు

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమవుతాయి. ఈసారి ఆషాఢంలో అమావాస్య జూలై 5న వస్తుంది. తరువాత వచ్చే ఆదివారంజూలై 7 నుంచి బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇక్కడ మొదటి పూజ జరిగిన తర్వాత తెలంగాణలోని ఇతర ఆలయాల్లో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. గోల్కొండ తర్వాతనే సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి, లాల్‌దర్వాజ మహంకాళి ఆలయంలో



పూజలు జరుగుతాయి. ఆషాఢమాసంలో చివరి రోజు గోల్కొండ కోటలోనే చివరి బోనం పూజ జరుగుతుంది. దీంతో బోనాల ఉత్సవాలు సమాప్తం అవుతాయి. గోల్కొండ కోటపై గల శ్రీఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో జూలై 7నుంచి నెల రోజుల వరకు ప్రతీ గురువారం, ఆదివారం బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరం నలు మూలల నుంచే గాక, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, వరంగల్, కరీంనగర్ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు వస్తారు. గోల్కొండ బోనాల ట్రస్ట్‌బోర్డు కమిటీ పదవీకాలం ముగియడంతో దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీ ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదలవుతుందని వారు తెలిపారు. ట్రస్ట్‌బోర్డు అధ్యక్ష పదవికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే చాలామంది రాష్ట్ర మంత్రులను కలుస్తూ తనకు అవకాశం కల్పించాలని కోరారు.

## జూలై6న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

మొదటిపేజీ తరువాయి..

జూలై 8న ఒగ్గు కళాకారులతో పుట్టమన్ను తెప్పించడంతో పాటు ఎస్ఆర్‌నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఎదుర్కోళ్లు, (శాక్తేయముగా) నిర్వహిస్తూ ఎల్లమ్మ దేవాస్థానం వరకు ఊరేగింపుగా రావడంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 9న ఆలయానికి తూర్పు ముఖంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డులో అమ్మవారి కల్యాణం నిర్వహిస్తారు. 10వ తేది 6 గంటలకు కల్యాణం వీక్షించేందుకు రాష్ట్ర నలు మూలల నుంచి వచ్చే భక్తులతో రథోత్సవ కార్యక్రమం ఉంటుంది. దీంతో ఉత్సవాలు ముగుస్తాయి. గత సంవత్సరం నిర్వహించిన కల్యాణానికి భక్తులకు ఎలాంటి అసౌకర్యాం కలుగకుండా మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నెల రోజుల ముందుగానే వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించేవారు.ఈ సారి మాత్రం కల్యాణ సమయం దగ్గర పడుతున్నా ఏర్పాట్లు, ఆలయ సుందరీకరణపై ఆలయ చైర్మన్, అధికారులు పెద్దగా దృష్టి సారించడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈవో నాగరాజు లాంగ్ లీవ్‌లో ఉండడం ఇన్‌చార్జి ఈవోగా బాధ్యతలు తీసుకున్న జ్యువెల్లరీ ఇన్‌స్పెక్షన్ అధికారి(జేవివో) అంజలి దేవి ఏర్పాట్లపై దృష్టి సారించాలని కోరుతున్నారు. గత సంవత్సరం అమ్మవారి కల్యాణం వీక్షించేందుకు అంచనాలకు మించి భక్తులు 10 లక్షల మంది విచ్చేశారు. ఈ సారి కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయనున్న నేపథ్యంలో సౌకర్యాలపై అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది.

## జమిలి ఎన్నికలపై కేంద్రం దృష్టి

మొదటిపేజీ తరువాయి..

ఉంచనున్నట్లు తెలిపాయి. మూడోసారి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలి వంద రోజుల్లో చేపట్టే కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలని లోక్‌సభ ఎన్నికలకు ముందే ప్రధాని మోదీ అన్ని శాఖలకు సూచించిన విషయం తెలిసిందే. దీనికి అనుగుణంగానే న్యాయశాఖలోని శాసన విభాగం సిద్ధమవుతోంది. జమిలి ఎన్నికలపై అధ్యయనం చేసిన మాజీ



రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ.. ఈ ఏడాది మార్చి 15న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నివేదిక అందించింది. లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత 100 రోజుల్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని అందులో సిఫార్సు చేసింది. వీటితోపాటు మూడు స్థాయిల ఎన్నికలకు ఉమ్మడి ఓటర్ల జాబితా, ఓటరు కార్డులను రూపొందించాల్సిన అవసరం ఉందని సూచించింది. మరోవైపు ఇదే అంశంపై అటు న్యాయశాఖ కూడా త్వరలోనే తన నివేదికను అందజేయనున్నట్లు సమాచారం. లోక్‌సభ, అసెంబ్లీలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని సూచించనున్నట్లు తెలుస్తోంది. వీటిని 2029 నుంచి అమలుచేయాలని, ఒకవేళ హంగ్ ప్రభుత్వం లేదా అవిశ్వాసం వంటి సందర్భాలు ఎదురైనప్పుడు ఏకీకృత ప్రభుత్వం కోసం నిబంధనను సిఫార్సు చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి.

### ఇక ఎగిరిపోనున్న ట్రూ కాలర్

న్యూఢిల్లీ,జూన్14: ఎవరి నుంచి, ఎక్కడి నుంచి కాల్ వస్తోందో తెలిపే యాప్ 'ట్రూకాలర్' ఇక అంతర్ధానం కానుంది. జులై 15 తర్వాత దానవసరం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే టెలికామ్ కంపెనీలు కాల్ చేస్తున్న వ్యక్తి పేరుతో పాటు అతని నంబర్ ను చూపించే విధంగా పనిచేస్తున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వారి కార్యాలయము,
సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్
NIT No. 05/E.E(R&B)/CBD/DB/HD/e-proc./24-25/184 Dt: 14/06/2024
హైదరాబాద్‌లోని భవన నిర్వహణ పనుల సంఖ్య(1) సంఖ్యలు: (మొత్తం ECV: 7,17,945) 1: OS-1, కుందన్‌బాగ్, రూ. 7,17,945. బిడ్ సమర్పణ ప్రారంభ తేదీ: 14.06.2024 మ॥ 3.00 గం॥లు. బిడ్ సమర్పణ ముగింపు తేదీ: 19.06.2024 మ॥ 3.00 గం॥లు.
మరిన్ని వివరాలకు: https://tender.telangana.gov.in
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B)
సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR R.O. No. : 86-DP/CL/ADVT/1/2024-25, Date: 14-06-2024

తెలంగాణ ప్రభుత్వం
పంచాయత్‌రాజ్ ఇంజినీరింగ్ విభాగము
జిల్లా పిఆర్ ఇంజినీర్ కార్యాలయము, పిఐయు ఖమ్మం
NIT No. 01/2024-25, to 06/2024-25, DT. 13.06.2024 (1st call)
ఈ దిగువ సంతకందారుచే SDF Funds పథకము కింద మంజూరైన 06 అభివృద్ధి పనులకు గాను అంచనా విలువ రూ. 46.60 లక్షలు ఆన్‌లైన్ టెండర్స్ రిజిష్టర్డ్ కాంట్రాక్టర్స్ నుండి పిలువబడుతున్నవి.
ECV, EMD ఇతర వివరములు https://tender.telangana.gov.in నందు తేది: 23-06-2024 నుండి లభించును. భవిష్యత్తులో ఏవైనా సవరణలు, నిబంధనలలో మార్పులు వున్నచో పై వెబ్‌సైట్ నందు మాత్రమే ప్రచురించబడును.
సం/- జిల్లా పిఆర్ ఇంజినీర్
పిఐయు ఖమ్మం
DIPR R.O. No. : 91-DP/CL/ADVT/1/2024-25, Date: 14-06-2024

## అంగన్వాడి కేంద్రాల లో బడిబాట ర్యాలీ కార్యక్రమం

ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ సత్యవతి.

రాయపర్తి మండలం జూన్ 14 ప్రజా జ్యోతి.
మండలం లోని కొండూరు గ్రామంలో శుక్రవారం అంగనవాడి విద్యార్థులతో బడిబాట ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు న్నర సంవత్సరాలు




నిండిన బాల బాలికలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ఆమె కోరారు.బాల బాలికలు పూర్వ ప్రాథమిక విద్యను నేర్చుకొని ఉత్తమ పౌరులుగా మారతారని ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. సందర్భంగా ఎంపిటిసి చిర్రా ఉపేంద్ర మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన ప్రతి బాలబాలికను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి విద్యను అభ్యసించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ప్రణీత రాజు బాడీ ఉపాధ్యాయులు సుజాత ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు

రాయపర్తి మండలం జూన్ 14 ప్రజా జ్యోతి.1
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ అనిరెడ్డి యాదమ్మ గురువారం మరణించగా శుక్రవారం వారి పార్థివా దేహానికి నివాళు



అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి బి.అర్.ఏస్.మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రైతు కమిటీ అధ్యక్షులు పరుపల్లి సుధాకర్ రెడ్డి మండల కో ఆప్షన్ మెంబర్ అశ్రఫ్ పాషా, పార్టీ యూత్ నాయకులు చిల్వేర్ సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను సందర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్

కేసముద్రం, జూన్ 14 ( ప్రజా జ్యోతి ):
మండల కేంద్రంలోని డాక్టర్ పి. వెంకటేశ్వర్లు సంతోష్ పాస్టర్ క్లినిక్ షార్ట్ సర్క్యూట్ తో ఇటీవల దగ్ధం కాగా శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి సందర్శించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ డాక్టర్ వెంకటేశ్వర్లకి ధైర్యం చెప్పి అలాగే క్లినిక్ సెంటర్ కు ఇన్సూరెన్స్ ఉంటే ప్రభుత్వం నుండి వచ్చే ఇన్సూరెన్స్ ను త్వరగా అందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, బండారు దయాకర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మందుపాతర పేలి మహిళకు తీవ్రగాయాలు

వెంకటాపురం జూన్14 (ప్రజాజ్యోతి) :
ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ-చత్తీస్ ఘడ్ సరిహద్దు మండలాలైన వాజేడు,వెంకటాపురంలోని గ్రామాల ప్రజలు ఎక్కువశాతం వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు.అవసరాల నిమిత్తం అప్పుడప్పుడు అడవికి కట్టెలకోసం వెళ్లాల్సి వస్తుంది.అలా వెళ్ళినప్పుడు పోలీసులను టార్గెట్



చేసి మావోయిస్టులు అమర్చిన బాంబులకు బలై అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు.కొద్దిరోజుల క్రితం వాజేడు మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లెందల.ఏసు అడవికి కట్టెల కోసం వెళ్లి కొంగాల గుట్టపైన మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబు పేలి ప్రాణాలు కోల్పోయిన సంఘటన మరువకముందే గురువారం వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని చొక్కాల గ్రామానికి చెందిన డర్ర.సునీత అనే మహిళ మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి తీవ్ర గాయాల పాలయ్యింది. వివరాల్లోకి వెళితే..సరిహద్దు రాష్ట్రమైన చత్తీస్ ఘడ్ లోని దట్టమైన అడవిలో గుట్టల పైన వెలసిన బెడెం మల్లన్న స్వామి దర్శనానికి చొక్కాల గ్రామానికి చెందిన సుమారు వందమందికి పైగా భక్తులు అడవిమార్గం వెంట కాలినడకన స్వామివారిని దర్శించుకోవడానికి బయలుదేరి వెళ్లారు.మార్గం మధ్యలో డార్ర.సునీత అనే మహిళ ప్రెజర్ బాంబు మీద కాలు వేయడంతో భీకర శబ్దంతో పేలుడు సంభవించింది.ఒక్కసారిగా విస్ఫోటనం సంభవించడంతో ప్రెజర్ పంపు మీద పడ్డ సునీత పాదం తీవ్రంగా చిద్రమైంది. ఒక్కసారిగా ఆమె కుప్పకూలిపోవడంతో ఆమె వెంట ఉన్నవారు ఏం జరిగిందో అర్థం కాక ఆహకారాలు చేస్తూ వణికిపోయారు.చుట్టూ ఉన్నవారు తేరుకొని వెంటనే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ కు సమాచారం తెలపడంతో ఆయన కొంతమంది పార్టీ శ్రేణులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు.హుటా హుటిన బాధితురాలిని మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ కి తీసుకొచ్చారు.డాక్టర్లు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం కార్పొరేట్ వైద్యశాలకు తరలించారు.అనుభవజ్ఞులైన వైద్యులు ఆపరేషన్ నిర్వహించి బాంబు పేలుడుతో చిద్రమైన కాడికి కాలును తొలగించారు.ఈ సంఘటనతో ఆ కుటుంబంతో పాటు గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.రెండు మండలాలలో అతి కొద్ది రోజుల వ్యవధిలోనే వరుసగా ఇలాంటి సంఘటనలు జరగడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## బడిబాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం

మంగపేట మండలం జూన్ 14 ప్రజాజ్యోతి.
మండలంలోని కమలాపురం, మంగపేట, కోమటిపల్లి, లక్ష్మీనర్సాపూర్ ప్రాథమిక పాఠశాలలలో శుక్రవారం బడిబాటలో భాగంగా మండల





విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులచే సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్నినిర్వహించారు. మిగిలిన పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులచే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న పథకాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ మౌలిక వసతుల కల్పన, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, సీఎం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనము, స్నాక్స్, విద్యార్థులకు మూత్రశాలలు, విశాలవంతమైన తరగతి గదులు, ఎలక్ట్రిఫికేషన్, మూత్రశాలల మరమ్మత్తుల నిమిత్తం అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద కార్యక్రమాలు చేపట్టారు. తల్లిదండ్రులందరూ తమ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఎక్కువ మొత్తంలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడవలసిందిగా మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఈ కో ఆర్డినేటర్ సాంబయ్య, జిసిడిఓ రమాదేవి, రాజుపేట, కమలాపురం, మంగపేట, తిమ్మంపేట పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, తదితర పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాడే మోసిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

మాజీ సర్పంచ్ వెంకన్న కుటుంబానికి అండగా ఉంటాం

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

కేసముద్రం, జూన్ 14 ( ప్రజా జ్యోతి): మండలంలోని సబ్ స్టేషన్ తండ గ్రామ పంచాయతీకి తొలిసారిగా ఎన్నికైన తాజా మాజీ సర్పంచ్ గుగులోత్ వెంకన్న గత శుక్రవారం పెనుగొండ క్రాస్ రోడ్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వలన లారీ ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడి వరంగల్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు .ఈ మేరకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి శుక్రవారం సబ్ స్టేషన్ తండా స్వగృహంలో ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అంతిమ యాత్రలో పాడే మోశారు. సబ్ స్టేషన్ తండ గ్రామపంచాయతీకి మొదటి సర్పంచిగా తన కలను నెరవేర్చుకున్న వెంకన్న ఇలా అకాల మరణం చెందడం పట్ల తండా దుఃఖ సాగరంలో మునిగిపోయింది. మంచి భవిష్యత్తు ఉన్న నాయకుడు ఇలా అకాలమరణం చెందడం పట్ల తండావాసులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పిసిసి సభ్యులు దశ్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, బండారు దయాకర్, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, ఎంపీటీసీ బలు,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మాజీ సర్పంచ్ మధుగిరి సాంబయ్య, పోలపాక నాగరాజు, వేముల శ్రీనివాస్



రెడ్డి, ఎండీ అయుబ్ ఖాన్,గొల్లపల్లి మహేందర్, మాలు, యదగిరి,ముజ్జు షేక్,అరుణ్, రాకేష్,రాజేందర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## దేవుడి మాన్యానికి రక్షణ కల్పించాలంటూ రోడ్డుపై ధర్నా

వెంకటాపురం జూన్ 14 (ప్రజాజ్యోతి) :
ములుగు జిల్లా వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామంలోని శ్రీ ఏకదంత వరసిద్ధి వినాయక స్వామి దేవాలయానికి సంబంధించిన భూమిని చతీస్గడ్ రాష్ట్రం నుండి వలస వచ్చిన ఆదివాసులు కబ్జా



చేస్తున్నారంటూ బెస్తగూడెం గ్రామానికి చెందిన ప్రజలు,భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి మండల కేంద్రంలోని శివాలయం దగ్గర రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ధర్నా సమాచారం తెలుసుకున్న ఎస్సై అశోక్ ఆ ప్రాంతానికి చేరుకొని ఆందోళన చేస్తున్న ప్రజలతో మాట్లాడారు.భూమి సమస్య ఏదైనా ఉంటే తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని సర్ది చెప్పడంతో ఆందోళనకారులు ధర్నా విరమించారు.అనంతరం భారీ ర్యాలీగా మండల తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లారు.తహసిల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసిల్దార్ కు మెమోరాండం అందించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..గత ముప్పైఏళ్ల క్రితం నుండి దేవాలయం ధూప,దీప,నైవేద్యాల ఖర్చులకోసం ఉపయోగకరంగా ఉ ంటుందని.దేవాలయానికి ఆనుకొని ఉన్న ఆ భూమిని గ్రామస్తులమంతా కలిసి బాగుచేస్తూ,సాగు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు.ఐదు,ఆరు సంవత్సరాల క్రితం పక్కరాష్ట్రం నుండి వలస కూలీలుగా వచ్చిన ఆదివాసులు వ్యవసాయ కూలీలుగా పనులు చేసుకుంటూ వాళ్ల సొంత గ్రామాలకు వెలుతూ,వస్తూ ఉండేవారని,ఈ క్రమంలో బెస్తగూడెం నుండి వెంకటాపురం వెళ్లే మార్గం పక్కన గుడికి సంబంధించిన కొంత ఖాళీ ప్రదేశంలో చిన్న చిన్న గుడిసెలు వేసుకొని ఉండేవారని అన్నారు.సంవత్సరం క్రితం ఒక్కసారిగా ఈ భూములు మాకే చెందుతాయి అంటూ గొడవకు వచ్చి కొంతమంది గ్రామస్తుల మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించి గ్రామస్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.అప్పటి నుండి ఏదో ఒక రకంగా ఆ భూమిని దక్కించు కోవడం కోసం వివిధ రకాల ప్రయత్నాలు చేస్తున్నారని,అందులో భాగంగానే గత నాలుగు రోజుల నుండి తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ అధికారులు దేవుడికి సంబంధించిన భూమిని దేవుడికే చెందేలా న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బెస్తగూడెం గ్రామానికి సంబంధించిన పెద్దలు,యువకులు,మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములపై ఆదివాసీలకే హక్కు

ఏఎస్పి రాష్ట్ర అధ్యక్షులు పూయికె.శంకర్..

వెంకటాపురం జూన్ 14 (ప్రజాజ్యోతి) :
ములుగు జిల్లా వెంకటాపురం మండలం గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు పూనెం.ప్రతాప్ ఆధ్వర్యంలో కొమరంభీం ఆదివాసులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారం నాటికి ఐదోవ రోజుకు చేరుకున్న సందర్భంగా ఏఎస్పి రాష్ట్ర అధ్యక్షులు పూయికె.శంకర్ దీక్ష శిబిరాన్ని సందర్శించి,ఆదివాసి సంక్షేమ పరిషత్ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐదు షెడ్యూల్ భూభాగంలో గిరిజనేతరులకు ప్రభుత్వ భూములపై ఎలాంటి హక్కులేదని అన్నారు.కొమరం భీం కాలనీ ఆదివాసీలకు గత 30 సంవత్సరాల నుండి స్థానికంగా ఉన్న భూమి ప్రభుత్వ అధికారులు ఎలా స్వాధీనం చేసుకుంటారని ఆయన మండిపడ్డారు.అదే ప్రభుత్వ భూమిని గిరిజనేతరులు సొంత ప్రయోజనాల కోసం ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. అదే ప్రయత్నంగా ఈరోజు ప్రధాన రహదారిపై బైఠాయిస్తూ గిరిజనుల ఆగడాలను ఆపాలని నినాదం చేస్తూ ఆదివాసి సమాజాన్ని కించపరిచే విధంగా రోడ్డుపై బైఠాయించి మాట్లాడారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రెవెన్యూ అధికారులు నిద్రమత్తు వీడి ఐదో షెడ్యూల్ భూభాగంలో ప్రభుత్వ భూములపై ఎవరికి హక్కు ఉంటుందో రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. మా ఊర్లో మా రాజ్యం తిరుగుబాటు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఏజెన్సీ ప్రాంతంలో వలస గిరిజనేతర్లు ఎలా వస్తున్నారని వారు ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొని అనుమతులు లేని నిర్మాణాలు చేస్తూ స్థిరాస్తులు కూడా పెట్టుకుంటున్నా ఏ అధికారికి కళ్లు కనిపించడం లేదా అని ఆయన



సూటిగా ప్రశ్నించారు.కొమరం భీమ్ కాలనీ ఆదివాసీల జోలికి వస్తే మాత్రం ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు.కొమరం భీమ్ ఆదివాసులకు న్యాయం జరిగేవరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని, దీక్షకు మద్దతుగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర జిల్లా మండల కమిటీలు వెన్నంటే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ ఐటీడీఏ అధికారులు స్పందించని యెడల పై స్థాయిలో సమస్యను తీసుకువెళ్తమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం.సాయి,కొమరం భీం ఆదివాసులు పాల్గొన్నారు.

## చేయూత స్వచ్ఛంద సేవ సంస్థకు అవార్డులు

వెంకటాపురం జూన్ 14 (ప్రజాజ్యోతి) :
ములుగు జిల్లా వెంకటాపురం మండలం శుక్రవారం హైదరాబాద్ లోని సంస్కృతి రాజ్ భవన్ హాల్ లో ఘనంగా నిర్వహించిన ప్రపంచ 20వ



రక్తదాన శిబిరం అవార్డుల ప్రధానం సందర్భంగా వెంకటాపురం మండలం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థ ఉపాధ్యక్షుడు చిడెం.సాయి ప్రకాష్ కు రెండవ అవార్డులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం.ప్రభాకర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.తెలంగాణ స్టేట్ రెడ్ క్రాస్ చైర్మన్ ఐఏఎస్ అజయ్ మిశ్రా,రెడ్ క్రాస్ సెక్రెటరీ మధన్ మోహన్,ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారికి ఎక్కువ రక్తం దాన శిబిరాలు చేసిన సందర్భంగా చేయూత స్వచ్ఛంద సేవా సంస్థకు రెండు అవార్డు రావడం జరిగింది.ఎక్కువ రక్తదాన శిబిరాలు పెట్టినందుకు గాను ఎక్కువమందిని మోటివేట్ చేసి హైయెస్ట్ మోటివేషన్ అవార్డు ఎక్కువ యూనిట్స్ భద్రాచలం రెడ్డి క్లాస్ సొసైటీకి ఇప్పించినందుకు గాను రెండు అవార్డులు తెలంగాణ రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ తెలంగాణ స్టేట్ రెడ్ క్రాస్ చైర్మన్ ఐఏఎస్ అజయ్ మిశ్రా రెడ్ క్రాస్ సెక్రెటరీ మదన్ మోహన్ చేతుల మీదుగా చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడికి ఫ్రెండ్ మెమొరంటంలో అప్రిషియేట్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ కు అవార్డుకు కారణమై తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ రక్తదాతలందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి తెలంగాణలోని అన్ని జిల్లాల యొక్క డైరెక్టర్లు చైర్మన్లు ఎమ్మెల్యేలు హెల్త్ డైరెక్టర్లు తెలంగాణ రెడ్ క్రాస్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## వాడబలిజ సేవాసంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం..

వెంకటాపురం జూన్ 14 (ప్రజాజ్యోతి) :
ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ-చతిస్గడ్ సరిహద్దు ప్రాంతంలో గురువారం సాయంత్రం జరిగినటువంటి బాంబ్ బ్లాస్ట్ లో తీవ్రంగా గాయపడి కాలు పోగొట్టుకున్నటువంటి డర్ర. సునీతను పరామర్శించి హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని చొక్కాల గ్రామ ప్రజలు అందరూ కలిసి వాడ బలిజ సేవా సంఘం తరపున ఇతరుల సహాయ సహకారాలతో వి ఆర్ కె పురం యూత్ అందరూ



కలిసికట్టుగా వసూలు చేసి నిరుపేద కుటుంబమైన దర్ర.సునీత హాస్పిటల్ ఖర్చుల కొరకు అక్షరాల1,20,000 వేల రూపాయలను సునీత భర్త మహేష్ కి అందజేశారు. అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకటరావు జాగ్రతి హాస్పిటల్ కి వచ్చి బాధితురాలను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల.వెంకటరావు,దర్ర. దామోదర్,తోట.నాని,దర్ర.రవి, సనగొండ. పోతురాజు,దర్ర. రాంప్రసాద్,దివాకర్,ప్రశాంత్, వెంకటేష్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్ల మండల తహసిల్దార్ ఆఫీస్ లో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్.**

టేకుమట్ల జూన్ 14 ప్రజాజ్యోతి న్యూస్
మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడం మూలంగా టేకుమట్ల మండల ప్రజలు చిట్యాల, మొగుళ్లపల్లి పోయి ఇబ్బందులు పడుతున్నారు ఆధార్ కార్డు ఆఫ్ డేట్ చేయాలన్న,ఆధార్ కార్డులో డేటాఫ్ బర్త్,పేరు తప్పు పడిన ప్రజలు ఇతర మండలాలకు పోయి అక్కడ పని కాక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు.



మండల కేంద్రానికి ఆధార్ కేంద్రం మంజూరైన ఇప్పటివరకు ప్రారంభించడం లేదు మండల కేంద్రంలో తక్షణమే ఆధార కేంద్రం ఏర్పాటు చేయాలని మండలంలోని మీసేవ కేంద్రాలు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తూ ఉన్నారు మండల కేంద్రంలోమీసేవ చుట్టూ ప్రజలు తిరిగి తిరిగి పోతా ఉ న్నారు అయినప్పటికీ రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు జిల్లా కలెక్టర్ స్పందించి ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టి ప్రజలకు సర్వీస్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న మీసేవ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం లేకపోతే ఆందోళన చేస్తామన్నారు.

## అత్యవసర సమయంలో రెడ్ క్రాస్ సేవలు ముందుంటాయి..

- రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం
- రక్త దాతలు ప్రాణదాతలు
- రక్త దాతలకు ప్రపంచ రక్తదాతల దినోత్సవ శుభాకాంక్షలు
- ప్రపంచ రక్త దాత దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్

హన్మకొండ, జూన్14(ప్రజా జ్యోతి):
అత్యవసర సమయంలో రెడ్ క్రాస్ సేవలు ముందుంటాయి అని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.శుక్రవారం హనుమకొండ సుబేదారిలోని రెడ్ క్రాస్ భవన్ లో ప్రపంచ రక్త దాతల దినోత్సవన్ని పురస్కరించుకొని రెడ్ క్రాస్ పాలకవర్గం రక్తదాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా



కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు సిక్తా పట్నాయక్ హాజరై రక్తదాతల సేవలను కొనియాడారు.కలెక్టర్ ముందుగా రెడ్ క్రాస్ సొసైటీ లోని తలసీమియా సెంటర్ ను సందర్శించి పిల్లలతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. తలసీమియా బాధితులకు పండ్లు పంపిణి చేశారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలకు పాలకవర్గాన్ని అభినందించారు. అనంతరం కార్ల్ ల్యాండ్ స్టినేర్ (ఫాదర్ ఆఫ్ బ్లడ్ డోనర్స్ ) చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు.ఈ సందర్భంగా సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ రక్తకేంద్రం, తలసీమియా సెంటర్, జనరిక్ మెడికల్ షాప్ నిర్వహణలో రాష్ట్రంలోనే ద్వితయ స్తానంలో ఉంది. కరోనా కాలంలో, వరదలు వచ్చినప్పుడు బాధితులకు నిత్యావసర సరుకులు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ఆదుకున్నారు. అత్యవసర సమయంలో రెడ్ క్రాస్ సేవలు ముందుంటాయి అని పేర్కొన్నారు. రక్తదాతలు చేసే రక్తదానం ముగ్గురికి ఉపయోగపడుతుంది వారి ప్రాణాలను కాపాడుతుంది ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను, రక్తదాన శిబిరాలు నిర్వహించిన ఆర్గనైజర్లను కలెక్టర్ అబినందించినారు. చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి మాట్లడుతూ మానవ శరీరంలోని రక్తం గ్రూపులను కనుగొన్నది కార్ల్ ల్యాండ్ స్టీనర్ అయన 14 జూన్ 1868 జన్మించారు అయన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ రక్త దాత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహించి అవసరం ఉన్న వారికి రక్తాన్ని అందిస్తున్నామని అన్నారు.రక్తదాన శిబిరాలు నిర్వహించిన ఆర్గనైజర్స్ కి ఇండియన్ రెడ్ క్రాస్ పక్షాన అభినందనలు తెలియజేశారు.అనంతరం సమాజంలో రక్తదాతలను మోటివేట్ చేసి రక్తదానశిబిరాలను నిర్వహించే వారికీ, ఉత్తమ రక్త దాతలుగా ఎంపికైన వారికీ కలెక్టర్, పాలకవర్గం చేతులమీదుగా ప్రశంసా పత్రము, షీల్డ్, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, పాలకవర్గ సభ్యులు, ప్రోగ్రాం కన్వీనర్ పొట్లపల్లి శ్రీనివాస్ రావు, పాలకవర్గ సభ్యులు, కోకన్వీనర్ పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, డాక్టర్ సిహెచ్. సంధ్యారాణి, బాశెట్టి హరిప్రసాద్, రక్తదాతలు, బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఆర్గనైజర్స్, రెడ్ క్రాస్ సిబ్బంది శివ కుమార్, శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైన ఆదర్శ విద్యార్థులు

నిడమనూరు,జూన్ 14(ప్రజాజ్యోతి): ఆర్థికంగా వెనుకబడిన,ప్రతిభావంతులైన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకొని.. డ్రాప్ అవుట్ సంఖ్యను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్(ఎన్ఎంఎంఎస్) పథకాన్ని అమలు



చేస్తోంది. ముఖ్యంగా 9వతరగతి – ఇంటర్మీడియెట్ వరకూ చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా ఈస్కాలర్షిప్‌ను అందిస్తోంది. దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా లక్ష మందికి కేంద్ర ప్రభుత్వం ఈ ఉపకార వేతనాలను ప్రకటిస్తున్న విషయం తెలిసిందే.ఇందులో భాగంగా గత డిసెంబర్ 10 వ తేదీన నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ (%చీవీమీ%) పరీక్షలో నిడమనూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 సంవత్సరానికి గాను 8వ తరగతి పూర్తి చేసుకున్న కోడి వెంకట్ ,కొంగరి చిన్మయి ఎంపికైయ్యారని. వీరికి 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరానికి రూ.12000 చొప్పున అందజేయనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు , ప్రిన్సిపాల్ అభినందించారు.

## కోదాడ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో సర్కార్ శివ" వెబ్ సిరీస్ చిత్రం షూటింగ్

- సర్కార్ శివ" వెబ్ సీరీస్ చిత్ర సన్నివేశాలు
- షూటింగ్ తిలకించేందుకు విద్యార్థుల సందడి

కోదాడ టౌన్ జూన్ 14 ప్రజా జ్యోతి

కోదాడ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం సర్కార్ శివ" వెబ్ సిరీస్ చిత్రం షూటింగ్ సన్నివేశాలను చిత్రీకరించారు. కోదాడకు చెందిన నిర్మాత నటుడు బుడిగం నరేష్ కుమార్ (నాని )రొడవేణి శ్రీనివాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ సన్నివేశాలు కళాశాల విద్యార్థుల కేరింతల నడుమున జోరుగా కొనసాగాయి. కాసాని శివ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కళాశాల విద్యార్థుల జీవితాల నైపద్యంలో కొనసాగుతుందని నిర్మాత నటుడు



నాని నరేష్ తెలిపారు. స్థానిక నటులతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు శుక్రవారం జరిగిన సన్నివేశాల్లో నటి మేఘన నటులు ప్రభాకర్ రావు మల్లికార్జున్ సత్యనారాయణ సైదయ్య సాయి శ్రీ లక్ష్మీ రాకేష్ శివ తదితరులు పై ప్రత్యేక సన్నివేశాలు చిత్రీకరించారు. కాగా బుడిగం నరేష్ గతంలో అనేక సందేశాత్మక వెబ్ సిరీస్ చిత్రాలు నిర్మించి నిర్మాతగా నటునిగా ప్రేక్షకుల నుండి విశేష ఆదరణ పొందారు ఈ చిత్రం కూడా ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందుతుందని నిర్మాత,నటుడు నాని నరేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులకు మోక్షం, వారం లో ఆన్ లైన్ లో నమోదు - ఆర్డివో జి. శ్రీనివాస రావు

మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజా జ్యోతి ) : ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని ధరణి పెండింగ్ దరఖాస్తులకు ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిష్కారం లభించినట్లయింది. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు నుండి వచ్చిన ధరణి దరఖాస్తులను రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ జి.శ్రీనివాస్ రావు సమక్షంలో ఆన్ లైన్ ప్రక్రియకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు పలు రకాల భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సుమారు 8,572 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి అంతా తప్పుల తడకగా ఉందని ఆరోపణలున్నందున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పలువురు దరఖాస్తు చేసుకున్నారు. రైతుకు సంబంధించిన



భూమి పట్టాదారు పాసుపుస్తకాలలో లేకపోవడం, కొలతలు ఎక్కువ, తక్కువ చూపడం, పేర్లు తప్పు ఉండటం, భూమి మాయమవడం, సర్వే నంబర్లు ఉన్నా భూమి లేకపోవడం, భూమి ఉన్న సర్వే నెంబర్లున్న భూమి లేకపోవడం, నిషేధిత భూములుగా చూపడం తదితర సమస్యలపై ఎన్నికలకు ముందు దరఖాస్తు చేసుకున్న సుమారు 2,000 రైతుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి జిల్లా కలెక్టరేట్ కు పంపించారు. ఎంపి, ఎమ్మెల్సి ఎన్నికల కారణంగా కలెక్టరేట్ లో ఆన్ లైన్ చేయలేదు. తిరిగి వాటిని మిర్యాలగూడ డివిజన్ కార్యాలయానికి పంపారు. మిర్యాలగూడ రెవిన్యూ కార్యాలయంలో దరఖాస్తుల ఆన్ లైన్ చేసే పనులు రెండు కంప్యూటర్లలో చేపట్టారు. వారం రోజుల్లో దరఖాస్తులను ఆన్ లైన్ చేస్తామని ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు తెలిపారు. ఇంతకాలం రైతులు ఎదురుచూస్తున్న ధరణి పెండింగ్ సమస్యలు పరిష్కారానికి నోచుకోనున్నాయి.

# విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

### తెలంగాణ రాష్ట్ర రోడ్డు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

### బడిబాట కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలు,దుస్తులు పంపిణీ

నల్లగొండ జూన్ 14(ప్రజాజ్యోతి): నకిరేకల్ నియోజకవర్గం నార్కెట్‌పల్లి మండలం బ్రహ్మణవెల్లంల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్ని విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జిల్లా ఎస్పీ చందన దీప్తి, జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతి, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ జయశంకర్ బడిబాటను తన స్వంత గ్రామం నుండే ప్రారంభించిన మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. మీ అందరి సహకారంతో మంత్రి ఈ పాఠశాలని జిల్లాలో ఒక ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేస్తారు. నల్గొండలో ప్రతీక్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నారు. మీ ఆశయాలకు అనుగుణంగా నకిరేకల్ నియోజకవర్గంలో నాణ్యమైన విద్యను అందిస్తాం......బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు, నార్కెట్‌పల్లి డిపోను పున ప్రారంభం చేయాలని కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నేను రైతు ఇంట్లో పుట్టిన రైతు బిడ్డని





నేను ఈ గ్రామంలో 7వ తరగతి వరకు ఈ పాఠశాలలోనే విద్యను అభ్యసించిన అని హర్షం వ్యక్తం చేశారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు......ఎమ్మెల్యే వీరేశం ప్రజల మధ్య అనునిత్యం ఉంటు ఎమ్మెల్యే అయ్యారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మూడు సార్లు మన గ్రామానికి రావటం జరిగింది. వచ్చే నాలుగునెలల్లో బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు ను పూర్తిచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ప్రారంభిస్తాం అని తెలిపారు. కొత్తగా 20 బస్సులను నార్కెట్‌పల్లిడిపోకి అందిస్తాం..... త్వరలో కొత్తగా 13 వేల టీచర్ పోస్ట్ లు భర్తీ చేస్తాం......పిల్లలు అందరూ బాగా చదువుకొవాలి..బ్రహ్మణవెల్లంల లో త్వరలో ఇందిరమ్మ ఇండ్లులను మంజూరు చేస్తాం అని అన్నారు. ఈ సంవత్సరం నుండి ప్రతి నెల ఒక్కసారి ఈ పాఠశాలకు వస్తాను. పాఠశాలకు మరింత అభివృద్ధి చేస్తాను అని తెలిపారు.

## వెంపటి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

తుంగతుర్తి జూన్ 14 (ప్రజా జ్యోతి)

తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా నూతనంగా చేరిన విద్యార్థులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట రామనర్సమ్మ ఉపాధ్యాయులతో కలిసి ఆహ్వానించి సరస్వతీదేవికి ప్రత్యేక పూజలను చేయించి, చిన్నారులకు అక్షర శ్రీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మన పాఠశాలలో ఆహ్లాదకరమైన చక్కని వాతావరణ తో పాటు సకల సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అందులో భాగంగా ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, నాణ్యమైన భోజనం అందిస్తున్నామని



తెలియజేశారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు గురుకులం, నవోదయ, క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోనే ఎక్కడలేని విధంగా ఈ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి తుంగతుర్తి మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా పక్క మండలాల నుండి కూడా తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ చేర్పిస్తున్నారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామ పుర ప్రముఖులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోరుకొప్పుల ఉమారాణి, ఉపాధ్యాయ బృందం భీవనపల్లి శ్రీనివాస్,పాలకుర్తి ఎల్లయ్య, పాలకూరి జ్యోతి,మల్లెపాక రవీందర్, రమాదేవి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే స్పందించి అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాల తరలించకుండ చూడాలి

### బి జె వై ఎం పట్టణ శాఖ డిమాండ్

భువనగిరి,జూన్ 14 (ప్రజాజ్యోతి) భారతీయ జనతా యువ మోర్చా భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్




ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం తీసుకోవడానికి ఎవ్వరూ లేకపోవడంతో గోడకు వినతిపత్రం అతికించి దం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ బిజెపి అధ్యక్షులు రత్నపురం బలరామ్ మాట్లాడుతు స్థానిక అర్బన్ లో ఉన్నటువంటి స్కూల్ ని వేరే ప్రాంతానికి తరలించడం సబబు కాదని ఎమ్మెల్యే,వెంటనే స్పందించి మన భువనగిరి నగరానికి చెందినటువంటి అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని భువనగిరి పట్టణంలోనే ఉండేటట్టు,చూడాలని ఆయన అన్నారు. కనీస వసతులు లేని మారుమూల ప్రాంతానికి తరలించడం సబబు కాదని వైద్యం రవాణా లేనటువంటి ప్రాంతంలో పాఠశాల నిర్వహిస్తే గత కొన్ని రోజుల,క్రితమే బోనగిరిలోని గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల ఒక విద్యార్థిని కూడా కోల్పోయామని అలాంటి సంఘటనలు మారుమూల ప్రాంతంలో జరుగుతే ఎంత మందిని కోల్పోతారో ప్రభుత్వ పెద్దలే గుర్తించాలని అన్నారు. అదే విధంగా అన్ని సౌకర్యాలు ఉన్న భువనగిరి పట్టణంలో ఉండేటట్టే చూడాలని ఆయన కోరారు. అలాగే బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్టణం కపిల్ మాట్లాడుతూ భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ఈ విషయంపై కలెక్టర్ డీఈవో విద్యార్థులు కలిసి,వాటి వివరాలు పత్రికా ముఖంగా కూడా అందరికి తెలిసే,విధంగా చేసినా కూడా ఇప్పటికీ స్థానిక ఎమ్మెల్యే కనీస స్పందన లేకపోవడం దురదృష్ట కరమని మన బోనగిరి నగరానికి చెందినటువంటి పాఠశాలను ఆలేరు అసెంబ్లీ ప్రాంతానికి తరలించడంపో చనీయమని ఎమ్మెల్యే గా మీకు భువనగిరి ప్రాంతం మీద ప్రేమ అభిమానం ఉంటే వెంటనే పాఠశాలను భువనగిరి నుండి తరలించ కుండా అడ్డుకొని మీప్రభుత్వ విప్ బీర్లు ఐలయ్య తోమాట్లా దతారా సిఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడతారా భువనగిరి నగరం నుండి పాఠశాల వెళ్లకుండా చూసుకునే చూడాలని అన్నారు. లేని యెడల, అడ్డు కోవడానికి యువ మోర్చా, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని ఆయన ఎమ్మెల్యే అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు బూరుగు మణికంఠ,మంగు నరసింహా రావు, బట్టు,క్రాంతి,కొలిచెలిమి మల్లికార్జున్,నాగు నరేష్, రత్నపురం,శ్రీశైలం కట్కమోజు ఉషా కిరణ్ ఎదగాని,సంతోష్, కల్లూరి జహంగీర్,కుమ్మరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు.

### మదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి.

### 30 రోజుల్లో డ్రగ్ రహిత జిల్లగా సూర్యాపేట జిల్లా.

సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 14(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో మదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్



సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల,డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టవలసిన చర్యలపై జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. మాదక ద్రవ్యాల వినియోగం పట్ల కలిగే నష్టాలను యువతకు అవగాహన పరిచేందుకు విస్తృత ప్రచారం కల్పించి,సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాటానికి సంబంధిత అధికారులు అందరూ క్రుషి చెయాలన్నారు. జిల్లాలో ఉన్న విద్యాసంస్థల్లో విద్యార్థుల అలవాట్లను,నడవడిని పరిశీలించాలని మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తన అలవాట్లను గమనిస్తూ ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలను తెలంగాణ సాంస్కృతిక సారధులు 12 మండలాలలో,పోలీస్ కళాబృందాలు 11 మండలాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,దీనిలో మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం జువైనల్ యాక్ట్ పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రులకు ఆశా,అంగన్వాడీలు,ఏఎన్ఎం లు బృందాలుగా ఏర్పడి మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను ముందుగా తల్లిదండ్రులకు తెలపాలని కలెక్టర్ పేర్కొన్నారు. మొదటి 15 రోజులు మండల కేంద్రాలలో తరువాత మున్సిపాలిటీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ జిల్లాలోని చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలను చెక్ చేయాలని డ్రగ్స్ గంజాయి వంటి పదార్థాల రవాణాను అరికట్టటానికి ఆర్టిఐ అధికారులు,ఎక్సైజ్,పోలీసు అధికారులు అన్ని చెక్ పోస్ట్ ల వద్ద పటిష్టంగా చెక్ చేయాలి అన్నారు. పశువుల రవాణా నియంత్రించేందుకు చెక్ పోస్ట్ ల వద్ద పశు సంవర్ధక శాఖ అధికారులను నియమించాలని ఎస్పీ తెలిపారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా దగ్గు మందులు,మత్తు నిచ్చే మందులను ఇవ్వకూడదని ఎస్పీ తెలిపారు. అన్ని పాఠశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలు సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు డ్రగ్స్,



మాదకద్రవేయాల పట్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్,జెడ్పి సీఈవో వి వి అప్పారావు,డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు,డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం,ఆర్డీవోలు సూర్యాపేట వేణుమాధవ్,కోదాడ సూర్యనారాయణ,సి సెక్షన్ సూపరింటెంట్ శ్రీనివాసరాజు,డిపిఓ సురేష్ కుమార్,డీ డబ్ల్యూ ఓ వెంకటరమణ,డిఇఓ అశోక్,డి ఐ ఈ ఓ కృష్ణయ్య,ఆర్టీవో ఎక్సైజ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చిరు వ్యాపారాలు ఫుట్ పాత్ ఆక్రమిస్తే చర్యలు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

కోదాడ టౌన్ జూన్ 14 (ప్రజా జ్యోతి) చిరు వ్యాపారులు ఫుట్ పాత్ ను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. శు



క్రవారం కోదాడ పట్టణం లో ప్రధాన రహదారి పక్కన చిరు వ్యాపారుల ఫుట్ పాత్ ఆక్రమణ లను క్రమబద్ధీక రించి మాట్లాడారు. ఫుట్ పాత్ ఆక్రమణలతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఖయ్యూం, హొంగార్డు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు.

- మదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి.
- 30 రోజుల్లో డ్రగ్ రహిత జిల్లగా సూర్యాపేట జిల్లా.
- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.
- ప్రవచనం వినిపించి..

శాస్త్రోక్తంగా ఎదుర్కోల ఉత్సవం నిర్వహించిన చిన జీయర్ స్వామి

మిర్యాలగూడ, జూన్ 14, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని గీత మందిర్ లో వెలసియున్న రుక్మిణి, సత్యభామ సహిత శ్రీకృష్ణ దేవాలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలలో శుక్రవారం జరిగిన ఎదుర్కోళ్ల కార్యక్రమానికి రామానుజ పీఠాధిపతి, ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు త్రిదండి శ్రీ శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల



లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ) లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం, జీయర్ స్వామి ప్రవచనాలు వినిపించారు. ఎదుర్కొల్ల కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరు అయ్యారు. వారికి స్వయంగా చిన్న జీయర్ స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. అధ్యంతం కన్నుల పండుగగా జరిగిన ఈ వేడుకలు భక్తజనులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బండారు కుశలయ్య, ప్రధాన కార్యదర్శి జివిడి ప్రసాద్, కోశాధికారివీరబొమ్మల యాదగిరి,గోళ్ళ వేణు, గందె రాము, చీదెళ్ళ శ్రీనివాస్,గుడిపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50% రాయితీ కల్పించాలి

భువనగిరి,14జూన్ (ప్రజాజ్యోతి) తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు . షానూర్ బాబా,ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కె,జెండగే కలిసి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు 50% రాయితీ కల్పించాలని వినతి పత్రం అందజేశారు. దానికి, వారు సానుకూలంగా స్పందించి రాయితీ కల్పించే విధంగా కృషి చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా శానూర్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ వార్త పత్రికల్లో ఎటువంటి జీత భత్యాలు లేకుండ పని చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమాజ సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదు కొని ఫీజులలో రాయితి కల్పిం చాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు,వెంకన్న జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్,జర్నలిస్టు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత

## పాఠశాలలకు నోట్ పుస్తకాల పంపిణీ



పంపిణీకి సిద్ధంగా ఉన్న నోట్ పుస్తకాలు

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 14 :-** నిజామాబాద్ జిల్లాకేంద్రం నుండి బోధన్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత,ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు 41135 నోట్ పుస్తకాలు శుక్రవారం మండల విద్యా వనరుల కార్యాలయానికి పంపిణీ చేసినట్లు మండల విద్యా శాఖాధికారి నాగ్ నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, ఇక్బాల్, నగేష్, సిఆర్పిలు విజయ్, బాబు, శివానంద్‌లు పాల్గొన్నారు.

### మహిళా సంఘం

## ఆధ్వర్యంలో ఏకరూప దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 14 :-** ఐకేపీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మినార్ పల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని ఎపీఎం గంగారాం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ప్రభుత్వం మహిళా సాంఘాల ద్వార కుట్టించిన ఎకరూప దుస్తులతో మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్,సొసైటి చైర్మన్ రవీంద్ర బాబు,పంచాయతీ కార్యదర్శి ప్రణయ్, సీసీ సాయికుమార్, విఓఏ వెంకటేశ్,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 14 :** 2024 25 సంవత్సరాల గాను పాఠశాల ప్రారంభోత్సవం కావడంతో ప్రైమరీ పాఠశాలలోని విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఎంపీపీ లోలపు రజిని, ఎంపీడీవో శ్రీనివాస్ లు చేపట్టారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా విద్యా సంవత్సరంలో అడుగుపెడుతున్నటువంటి విద్యార్థులకు అక్షరాభ్యాసాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అన్ని రకాల వసూళ్లతో పాటు విద్యార్థులకు ఉత్తమైన విద్యను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, పిఆర్టియు మండల అధ్యక్షుడ, కార్యదర్శి సోమలింగం గౌడ్, సాయ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయురాలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గొంతువాపు నివారణ టీకాలు



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 14** మండలంలోని మదన్ పల్లి, మదన్ పల్లి క్యాంప్ గ్రామాలలో పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అవులకు, గేదెలకు గొంతు వాపు, జబ్బు వాపు టీకాలను మండల పశు వైద్యాధికారి డాక్టర్ కిరణ్ దేశ్ పాండే ఆధ్వర్యంలో టీకాలను వేయడం జరిగింది.ఈ సందర్భంగా పశు వైద్యాధికారి కిరణ్ దేశ్ పాండే మాట్లాడుతూ మండలంలో గొంతు వాపు,జబ్బ వాపు టీకాలు పశువైద్య కేంద్రంలో అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. తొలకరి జల్లులు పడగానే పశువులకు వ్యాధులు వచ్చే ప్రమాదముందని అందుకని ముందుగా పశువులకు టీకాలు వేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమామ సహేర్, వీనిత, గంగజమున, అహ్మద్ పాషా, శ్రీనివాస్, పుష్ప, జైల్ సింగ్, సుధీర్ పాల్గొన్నారు.

## ఈద్గ- కబ్రస్తాన్ సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్



– గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 14.** కామారెడ్డి పట్టణంలో శుక్రవారం కోర్ట్ రోడ్ లోని గల ఉన్నా ఈద్గ– కబ్రస్తాన్ ను సందర్శించారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ సోమవారం బక్రీద్ పండుగ ఉన్నందున పూర్తిస్థాయిలో నీటి సమస్య మరియు టెంట్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలోని వైస్ చైర్ పర్సన్ ఉర్దొండ వనిత రవి, మున్సిపల్ ముస్లిం కమిటీ మెంబర్స్, మజీద్ సదర్ ఫారూఖ్, మరియు కామారెడ్డి పట్టణ కౌన్సిలర్, చాట్ల రాజేశ్వర్, పాత శివ కృష్ణమూర్తి, అన్వర్ హైమద్, పంపరి శ్రీనివాస్, మహమ్మద్ ఇషాక్ షేరు, మమత సాయిబాబా, హాఫీస్ మిర్జా బాగ్, ఎండి సలీం, చాట్ల వంశీకృష్ణ,ఎండి లడ్డు, ఎండి యామిన్, మరియు లక్ష్మీనారాయణ, జమీర్, ఇమ్రాన్, మున్సిపల్ అధికారులు, భవాని, రవీందర్, పాల్గొన్నారు.

### అపర భగీరథుడు పట్టు వదలని

## విక్రమార్కుడు ప్రజా సేవకుడు రైతు పక్షపాతి

– ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 14.** ఎలాగైనా కాలేశ్వరం ప్యాకేజీ 20. 21. 22.(ప్రాణహిత చేవెళ్ల) ప్రాజెక్టు పూర్తి చేసి కామారెడ్డి జిల్లా రైతులకు రెండు లక్షల 75 వేల ఎకరాలకు సాగునీరు అందించే ధ్యేయంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పనులు ప్రారంభించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి అవుతే కాంగ్రెస్ పార్టీకి షబ్బీర్ అలీ కి పేరు వస్తుందని దానిపై కక్ష కట్టి, ఏలాంటి నిధులు విడుదల చేయకుండా తొక్కి పెట్టారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎట్టి పరిస్థితుల్లో తను కలలుగన్న ప్రాజెక్ట్ ప్రాణహిత చేవెళ్ల 20. 21 .22 పూర్తి చేయాలని పట్టుదలతో ప్రతిరోజు అధికారులతో ముఖ్యమంత్రితో మంత్రులతో ప్రాజెక్టు విషయంలో చర్చలు జరుపుతూనే ఉన్నారు శుక్రవారం తన నివాసంలో ఇరిగేషన్ సిఈ శ్రీనివాస్, ఈఈ మల్లేష్ పోచమల్లు, వారి బృందంతో సమీక్ష సమావేశం నిర్వహించారు అతి త్వరలో ప్రభుత్వం చే నిధులు మంజూరు చేయించి ప్రాణహిత చేవెళ్ల పనులు ప్రారంభించే దిశగా అడుగులు వేస్తున్నారు.

### విత్తనాలు కొనుగోలు

## చేసేటప్పుడు రసీదు తీసుకోవాలి

– టాస్క్ ఫోర్స్ బృందం ఏడిఏ అపర్ణ



**నాగిరెడ్డిపేట్ జూన్ 14(ప్రజా జ్యోతి)** విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా విత్తన డీలర్ల నుంచి తప్పకుండ రసీదు తీసుకోవాలని టాస్క్ ఫోర్స్ బృందం కామారెడ్డి ఏడిఏ అపర్ణ తెలిపారు. శుక్రవారం మండలంలోని పలు విత్తన దుకాణాలను టాస్క్ ఫోర్స్ టీంతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన దుకాణాలలోని స్టాక్ రిజిస్టర్లు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు, బిల్ బుక్కులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ విత్తన డీలర్లకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, అలాగే విత్తనాలు కొన్న ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని డీలర్లను ఆదేశించారు.గడువు ముగిసిన విత్తనాల బ్యాగులను పూర్తిస్థాయిలో స్టాక్ నుంచి తొలగించాలని గడువు ముగిసిన విత్తన బ్యాగులు విక్రయిస్తున్నట్లు దొరికితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆమె వెంట కామారెడ్డి ఏవో శ్రీనివాస్, దోమకొండ ఏవో పవన్ కుమార్, మండల ఎస్సై రాజు,ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్,మండల ఏవో విజయ శేఖర్ ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

– ఎస్సై రాజు



**నాగిరెడ్డిపేట్ జూన్ 14(ప్రజా జ్యోతి)** ప్రజలు ప్రశాంత వాతావరణంలో, మతసామరస్యంతో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ఎస్సై రాజు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బక్రీద్ పండుగ నేపథ్యంలో హిందూ,ముస్లిం మతాల పెద్దలతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని, ఒకరి మతాన్ని ఇంకొకరు గౌరవించుకోవాలని కోరారు. చట్టాన్ని గౌరవిస్తూ, ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, పోలీసులకు సహకరిస్తూ సామరస్య పూర్వకంగా ఎలాంటి అలవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఉమేష్ ,ఇరు మతాల పెద్దలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పెద్ద కొడప్ గల్ కాంగ్రెస్ మండల నాయకుడు మల్లప్ప పటేల్ ఎంపీ సురేష్ శెట్కార్‌కు సన్మానం



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జూన్14** జుక్కల్ నియోజకవర్గం జహీరాబాద్ ఎంపి సురేష్ శెట్కార్ ను హైద్రాబాద్ లోని ఆయన స్వగృహంలో గురువారం కామారెడ్డి జిల్లా వీర శైవ లింగాయత్ కార్యదర్శి , పెద్ద కొడప్ గల్ మండల నాయకులు మల్లప్ప పటేల్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. లింగాయత్ లను ఓబీసీ లో చేర్చడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లింగాయత్ సమాజానికి ఎంపి షెట్కార్ చేసిన సేవలు మరువలేమన్నారు.ఆయన కృషివల్లనే 2009లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజ శేఖర్ రెడ్డి లింగాయత్ లను బీసీలో చేర్చారని తెలిపారు. అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి లింగాయత్ ల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ నాయకులు సంతోష్ పటేల్, ఆకాష్ పటేల్, పవన్ దేశాయ్ పాల్గొన్నారు.

### ధరణి సమస్యల పరిష్కారం పై

## రివ్యూ వీడియో కాన్ఫరెన్స్

– జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 14** ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక ద్వారా పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని తీసుకోవాల్సిన చర్యల పై శుక్రవారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు మార్చ్ ఒకటి నుంచి మార్చి 15 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, తహసిల్దార్ స్థాయిలో రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో అదనపు కలెక్టర్ స్థాయిలో కలెక్టర్ స్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగాపరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.సక్సేషన్ , పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన తర్వాత పరిష్కరించాలని అన్నారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బంది కేటాయించాలని ఆయన సూచించారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జి.ఎల్.ఎం, టి.ఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం లో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమిషనర్ పేర్కొన్నారు.ప్రతి మండలంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు.

**వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ..!**

కామారెడ్డి జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించాలని, సీ.సీ.ఎల్.ఏ కమిషనర్ సూచనల ప్రకారం వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు చంద్రమోహన్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ అర్.డి. ఓలు రంగనాథరావు, ప్రభాకర్, రమేష్ రాథోడ్, అన్ని మండలాల తాసిల్దార్లు , రెవెన్యూ సూపరింటెంట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

## పలికిన బీజేపి నాయకులు



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 14** ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా బీజేపి నాయకులు రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కి వెళ్లి ఎమ్మెల్యే పైడికి ఘన స్వాగతం తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పీర్సింగ్,మండల అధ్యక్షుడు సురేశ్,మాజీ వైస్ ఎంపీపీ అడెందర్,ఎంపీటీసీ ఒడ్డెన్న,మాజీ సర్పంచ్ శేఖర్,కలిగొట్ గంగాధర్,రమేష్, దర్మపతి,తదితరులు పాల్గొన్నారు.

### పుస్తకాలు, యునిఫామ్స్

## పంపిణీ చేసిన జడ్పి చైర్మెన్





**మాక్లూర్, ప్రజాజ్యోతి, జూన్ 14** మండలంలోని చిన్నాపూర్, మామిడిపల్లి గ్రామాలలో జరిగిన బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పి చైర్మెన్ విఠల్ రావు హాజరయ్యారు. విద్యార్థిని, విద్యార్థులకు బుక్స్,స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పి చైర్మెన్ విఠల్ రావు మాట్లాడుతూ పెద్దలు పనికి,పిల్లలు బాడీకి అనే నినాదంతో గ్రామాలలో ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ,ఎంపిడిఓ క్రాంతి, ఎంపీఓ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

### జుక్కల్ ఎమ్మెల్యే తోటలక్ష్మి

## కాంతారావుకి మంత్రి పదవి ఇవ్వాలి



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జూన్ 14** జుక్కల్ నియోజకవర్గం లోన్ పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి లో శుక్రవారం నాడు ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుషేగాం భూమయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి క్యాబినెట్లో చోటు ఇవ్వాలి మాట్లాడుతూ..జుక్కల్ నియోజకవర్గంలోజుక్కల్ ఎమ్మెల్యేతోట లక్ష్మీ కాంతారావుకి మంత్రి పదవి క్యాబినెట్లో తీసుకోవాలి మాట్లాడుతూ.. 1957లో జుక్కల్ అసెంబ్లీ సెగ్మ%శీ%ట్ ఎరుపడగా అప్పటి నుండి ఇప్పటి వరకూజుక్కల్ నియోజకవర్గానికి మంత్రి పదవి దక్కలేదు 1978లో జుక్కల్ ఎస్సీ రిజర్వేషన్ గాఉన్న నియోజకవర్గంగా గుర్తింపు పొందింది 46 సంవత్సరాలు ఇంతవరకు నియోజకవర్గానికి మంత్రి పదవి దక్కలేదు అభివృద్ధి పొందిన నియోజకవర్గాలు చూసుకున్నట్లయితే మంత్రి పదవి ఉన్న నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడిచాయి ఇందుకోసమే జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి వెనుకబడి ఉన్నది ఈసారి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పరిశీలించి క్యాబినెట్ మంత్రి పదవిలో తీసుకోగలరు విజ్ఞప్తి చేస్తున్నాం అదేవిధంగా క్యాబినెట్ మంత్రులు కూడా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారికి సపోర్ట్ చేస్తూ మంత్రి పదవి ఇచ్చే అంశాన్ని పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎమ్మెల్యే తోటలక్మి కాంతరావు గారికి మంత్రి పదవి మంజూరు చేసి జుక్కల్ నియోజకవర్గానికి ఆశీస్సులు అన్ని కాంగ్రెస్ పార్టీ అన్నదండలు ఉంటాయని అదే విధంగా దళితులు అభివృద్ధికికృషి చేస్తారని భావిస్తూ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీజీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుసేగాం భూమయ్య, మాదిగ జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెండి యాదవ్, నియోజకవర్గ కార్యదర్శి సాయిలు మాదిగ, జుక్కుల్ మండలా అధ్యక్షులు ఆయిల్ వార్ మారుతి మాదిగ, పెద్ద కొడప్ గల్ మండల అధ్యక్షులు రవీందర్ మాదిగ, పిట్లం మండల అధ్యక్షులు మైపాల్ మాదిగ, మద్నూర్ మండల అధ్యక్షులు శంకర్, మాదిగ బిచ్కుంద మండల సలహాదారులు బాల్, ఉపాధ్యక్షులు మారుతి, రాములు, మారుతి, రవి కుమార్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు సర్వగల పేరయ్య రామచంద్ర, నెంబర్ సర్వగల పండరి, సర్వగల సాయిలు సన్నాఫ్ లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపిక



**నాగిరెడ్డిపేట్ జూన్ 14(ప్రజా జ్యోతి)** మండలంలోని గోలిలింగాల ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన పవిత్ర నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉప కార వేతనాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వంలోని మానవ వనరుల శాఖ 2008లో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) పథకాన్ని ప్రారంభించిందని. ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు ఉపకార వేతనం అందించడంతో పాటు డ్రా పౌట్స్ ను నివారించి వారు ఉన్నత విద్యను కొనసాగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు . మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు కేంద్రం 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.12 వేల చొప్పున రూ.48 వేలు ఉపకార వేతనంగా అందజేస్తుందని తెలిపారు.నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన పవిత్రకు ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామస్థులు పలువురు పెద్దలు ప్రశంసించారు.

## జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

-కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి
-సిఐటియు డిమాండ్

తాండూర్ జూన్ 14 ప్రజా జ్యోతి :
జీపీ కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలంటూ సిఐటియు, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు గత 7 నెలలుగా జీతాలు



చెల్లించకుంటే వారి జీవనోపాధి ఎలా సాగుతుందని ప్రశ్నించారు. శుక్రవారం రోజు తాండూర్ మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికుల వేతనాలు పెంచుతామని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చి ఇంతవరకు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిఐటియు డివిజన్ నాయకులు సురేష్, పంచాయతీ కార్మిక నేతలు శాంతమ్మ వెంకటమ్మ నరసింహులు దస్తప్ప అంజలప్ప వెంకటప్ప గుండప్ప చంద్రప్ప బసప్ప లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులకు ఆహ్వానం

-ప్రజలకు అందుబాటులోకి ప్రజా పాలన సేవ కేంద్రం
-మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న

తాండూర్ జూన్ 14 ప్రజా జ్యోతి:- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అర్హులైన పేదలకు అందించేందుకు గాను ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించడం కోసం



స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రజాపాలన సేవ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని మున్సిపల్ చైర్పర్సన్ తాటికొండ స్వప్న వెల్లడించారు. శుక్రవారం రోజు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి తో కలిసి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇదివరకు ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. లబ్ధి పొందని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు ప్రజా పాలన సేవా కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కార్యాలయం పని దినములలో ఉదయం 10గంటల 30 నిముషాల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గాయపడిన వ్యక్తి శేఖర్ ను పరిశీలిస్తున్న ఎఫ్ఆర్ఓ

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 14 :
వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం రోజు అర్ధరాత్రి 9 గంటల సమయంలో





బహిర్భూమికి వెళ్లిన శేఖర్ అనే వ్యక్తిపై చెట్టు చాటున ఉన్న పులి దాడి చేయడంతో వెంటనే అప్రమత్తమై పులి బారి నుండి తప్పించుకొని గ్రామానికి పరుగులు తీయడం జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న గ్రామస్తులు వెంబడి వెళ్లి పరిశీలించగా పులిజాడలను గుర్తించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడం జరిగింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఎఫ్ఆర్ఓ సయ్యద్ ముగ్దన్ హుసేని, డిఆర్ఓ సుమలత, బీట్ ఆఫీసర్ ఆంజనేయులు కొత్తపల్లి గ్రామానికి వెళ్లి శేఖర్ ను గ్రామంలో అందరిని పరిశీలించగా వ్యక్తికి అయిన గాయాలను ను చూసి పులి అ అది వేరే జంతువా గుర్తిస్తామని గ్రామ ప్రజలకు సమాచారం అందించడం జరిగింది. ఎంత మేరకైనా గ్రామ ప్రజలు చేను దగ్గరికి ఒక్కరే వెళ్లకుండా జాగ్రత్త గుంపులుగా వెళ్లి జాగ్రత్త తీసుకోవాలని గ్రామ ప్రజలకు అటవీశాఖ అధికారులు సూచించారు.

## జ్వరం మాత్రలు వికటించడంతో వ్యక్తి మృతి

బొంరాస్పెట్ జూన్ 14(ప్రజాజ్యోతి): బొంరాస్పేట్ ఎస్. ఐ ఎం.డీ రాహుఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. బొమ్రాస్పెట్ మండలం మేట్లకుంట గ్రామానికి చెందిన, పల్లెగడ్డ మల్లేష్ తండ్రీ కీర్తి.శే నర్సింలు వయస్సు 32 సంవత్సరాలు. తేది 13/06/2024 నాడు అందజా 11.00 గంటల ప్రాంతంలో మోతాదుకు మించి, జ్వరం మాత్రలు వేసుకోవడంతో వికటించి మరణించడం జరిగింది. అయితే మృతుడు మత్తు త్రాగిన మత్తులో జ్వరం మాత్రలు వేసుకోవడంతో



జరిగింది అని, మృతిడి తల్లి యాదమ్మ ఈచిన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు..

## విప్లవ కారుడు చేగువేరా జయంతి వేడుకలు

-ఘనంగా నివళులర్పించిన ప్రజాసంఘాల నాయకులు

తాండూర్ జూన్ 14 ప్రజా జ్యోతి :
ప్రపంచ విప్లవ కారుడు వేగుచుక్క చేగువేరా జయంతి వేడుకలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద విప్లవకారుడు వేగుచుక్క చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్, విద్యార్థి సంఘ నాయకుడు దీపక్ రెడ్డిలు మాట్లాడుతూ సామ్రాజ్యవాదుల గుండెల్లో గుబులు పుట్టించిన ధీరుడు, ప్రపంచంలో ఏ పేదవాడికి అన్యాయం జరిగినా అక్కడ నేనుంటా నని అభయమిచ్చిన మహనీయుడు చేగువేరా జయంతిని సంతోషకరమన్నారు. అర్జెంటినా మార్క్సిస్ట్ విప్లవకారుడు, వైద్యుడు, రచయిత, మేధావి, గెరిల్లా నాయకుడు, సైనిక సిద్ధాంతకుడు, క్యూబన్ విప్లవములో ప్రముఖవ్యక్తి అయినా చేగువేరా జూన్ 14, 1928న జన్మించాడని చెప్పారు. ప్రపంచంలో ఉన్న ఏ పేద బడుగు బలహీన వర్గాల వారికీ జీవితాంతం అండగా ఉంటానని ఆయన జీవిత కాలం అంతయు విప్లవ బాటలోనే నడిచిన మహనీయుడు చేగువీర అని గుర్తు చేశారు. ఇప్పటికి ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదపు , కార్పొరేటు ,బడా పెట్టుబడుదారులు



కార్మికులను ,కర్షకులను పట్టిపీడిస్తున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ కూడ ఒక చేగువేరా ల విప్లవబాటలో నడవవలసిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బలరాం, నరేష్, రాజు ,వెంకట్, శ్రీనివాస్, నవీన్, కృష్ణ, రవికుమార్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## ధరణిలో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి

- కలెక్టర్లను ఆదేశించిన సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

వికారాబాద్ ప్రతినిధి, జూన్14(ప్రజా జ్యోతి):
ధరణి మాడ్యూ ల్స్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యత పరంగా అన్ని స్థాయిలలో త్వరితగతిన పూర్తి



చేయాలని సీ సి ఎల్ ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు ఆదేశించారు. శుక్రవారం వి.సి మీటింగ్ హాల్లో సి సి ఎల్ ఏ కార్యాలయం నుండి సీసీఎల్ఏ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీవోలు, మండల తహసీల్దార్ లు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల లోని ధరణి మాడ్యూల్స్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని తెలిపారు. కార్యాలయ స్థాయిలో పరిశీలన చేసి వాటిని క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. జిల్లా లో





తహసీల్దార్, ఆర్ డి ఓ,అదనపు కలెక్టర్ అన్ని స్థాయిలలో ప్రాధాన్యత పరంగా దరఖాస్తులను ప్రతిరోజు మానిటర్ చేస్తూ డిస్పో జల్ చేయాలన్నారు. అనంతరం ఆర్ డి ఓలు తహసీల్దార్ ల తో కలెక్టర్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న ధరణి , ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని మండల తహసీల్దార్ లకు ఆదేశించారు. డబల్ డిజిటల్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను కూడా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వాసు చంద్ర, శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాగా చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్ : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

మౌలాలి, జూన్ 14, (ప్రజాజ్యోతి): చిన్ననాటి నుంచే బాగా కష్టపడి చదువుకుంటేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉ ఒటుందని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. విద్యా సంవత్సరం పునః ప్రారంభం



సందర్భంగా శుక్రవారం ఆమె డివిజన్ పరిధిలోని ఎంపీపీ ప్రభు త్వ పాఠశాలను సంద ర్శించి విద్యార్థులకు నూతన పుస్తకాలు పంపి ణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడు తూ..నేడు ప్రభుత్వ పాఠ శాలలో విద్యార్థులకు ఇంగ్లీషు మీడియంలో నాణ్యమైన విద్య లభి స్తుందన్నారు. సర్కారు బడిలో ఎలాంటి ఫీజులు, డొనేషన్లు ఉండవని చెప్పారు. ప్రభుత్వ బడు ల్లో చదివే విద్యార్థు లకు ప్రతి సంవత్సరం ఉచితం గా పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్ లు అందచేయడం జరుగుతుందన్నారు. నిష్ణాతులైన, అనుభవ జ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయడం జరుగుతుందని తెలిపా రు. సర్కర్ బడిలో గతం లో కన్నా ఇప్పుడు మెరుగైన సదుపాయాలు సమకూర్చడం జరిగిందని చెప్పారు. మంచి పౌష్టికా హారంతో మధ్యాహ్న భోజనం, సువిశాలమైన ఆట స్థలాలు, పాఠశాల లోనే గ్రంథాలయాలు, ప్రొజెక్టర్ల ద్వారా విద్యా బోధన, ఉచితంగా స్కూల్ యూనిఫామ్స్ వంటివి ప్రభుత్వం అందచేస్తుంద న్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవి ష్యత్ కోసం వారిని సర్కా ర్ బడిలో చేర్పించి, విద్యా ర్థుల అభివృద్ధికి తోడ్పా టు అందించాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శిల్ప, బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి నవీన్, నాయ కులు సాయి సురేష్, శ్రీకాంత్, గోపాల్, నరేందర్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ వేడుకలకు తెలంగాణ గమ్యస్థానం

థేమ్స్ తరహాలో మూసీ నది ప్రక్షాళన
- వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనం ప్రారంభోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు
- దేశ, విదేశాల నుంచి 700 ప్రతినిధులు హాజరు

శేరిలింగంపల్లి,జూన్14 (ప్రజాజ్యోతి):
ఆత్మీయ వేడుకలకు తెలంగాణ గమ్య స్థానమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనాన్ని హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మంత్రి ప్రారంభించారు. తెలంగాణ టూరిజం, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ 3వ ఎడిషన్, 3వ టీసీఈఐ ఎస్ఐడబ్ల్యూపీసీ గ్లోబల్ 2024 బియాండ్ ఇమాజినేషన్, 7వ టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలు రేపు కూడా జరగనున్నాయి. ఈ మెగా ఈవెంట్‌లో దేశ,విదేశాల నుంచి 700 మంది ప్రతినిధులు హాజరయ్యారు. లోకల్ ఎకానమీకి ఊతమివ్వడానికి 'వెడ్ ఇన్ ఇండియా', 'వెడ్ ఇన్ తెలంగాణ' ను ప్రోత్సహించడం ఈ ఈవెంట్ లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ బడ్జెట్‌లకు అనుగుణంగా విభిన్న ఎంపికలను అందిస్తుందన్నారు. తెలంగాణ మీ పెళ్లి కలను సాకారం చేసుకోవడానికి కావాల్సినవన్నీ అందిస్తుందని తెలిపారు. సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ మూడో ఎడిషన్‌కు ఆతిథ్యం ఇవ్వడం తెలంగాణకు గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఆళ్ల బలరాం బాబు మాట్లాడుతూ మానవజాతిలో ఎన్నడూ లేని విధంగా అత్యంత వైభవంగా జరిగిన వివాహాలలో లక్షలాది సంవత్సరాల క్రితం జరిగిన శ్రీనివాస కల్యాణమే గొప్ప ఘట్టానికి నిదర్శనమన్నారు. గొప్ప వివాహాలకు సాక్షిగా నిలిచిన భూమి ఇదన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్‌లో అతిపెద్ద సమావేశ స్థలాలు ఉన్నాయన్నారు.





భారతదేశంలో 16 మంది పూల డిజైనర్లు వివాహాల రూపకల్పనలో తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. సోమశిల, నాగార్జున సాగర్, వరంగల్ ఇతర ఆకర్షణీయమైన ప్రదేశాలు, ప్రత్యేక జోన్లలో వివాహ గమ్యస్థానాలను అభివృద్ధి చేయడానికి తెలంగాణ టూరిజం ప్రణాళికలను అమలు చేయడానికి ఈ కార్యక్రమంలో చర్చలు జరిగాయి. కోహ్-ఇ-నూర్ ఆఫ్ ఇండియా' హైదరాబాద్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు, ప్రశంసలు తెచ్చిన ఈవెంట్‌కు ఈవెంట్ మేనేజర్ లేదా కంపెనీకి అత్యున్నత గౌరవం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ డైరెక్టర్ కే నిఖిల, టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు, జనరల్ సెక్రటరీ రవి బురా, బిజినెస్ హెడ్ హైటెక్స్ టీజీ శ్రీకాంత్ - బిజినెస్ హెడ్ హైటెక్స్, సాయి శ్రవణ్ మాదిరాజు, కన్వీనర్ ఎస్ఐడబ్ల్యూపీసీ గ్లోబల్ 2024 రామ్ కే ముప్పన, కన్వీనర్ టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 హిరీష్ రెడ్డి, కో-కన్వీనర్ కుమార్ రాజా, కో-కన్వీనర్ సౌరబ్ సురేఖ, కో-కన్వీనర్ సుధాకర్ యారబడి, టీసీఈఐ కో కన్వీనర్, ఎక్సలెన్సీ కౌన్సెల్ జనరల్. కింగ్డమ్ ఆఫ్ లెసోతో %ం% ఫౌండర్ ప్రెసిడెంట్ సూరత్ సింగ్ మల్హోత్రా -హిస్, టీసీఈఐ మాజీ అధ్యక్షుడు ప్రతాప్ జడేజా, టీసీఈఐ కోశాధికారి తౌఫిక్ మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య వంతులు ఎవరైనా రక్త దానం చేయవచ్చు

- రక్త దానం చేసి మరొకరి ప్రాణం కాపాడుదాం
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 14(ప్రజా జ్యోతి):
ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో రక్త దాన శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 14 న ప్రపంచ రక్త దాతల





దినోత్సవం జరుపుకుంటాం అని, రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేము కాబట్టి 18 నుండి 55 సంవత్సరాలు లోపు వయసు ఉన్న ఆరోగ్య వంతులు ఎవరైనా రక్తాన్ని దానం చేసి మరొకరి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్త దానం చేయడం వలన బలహీన పడి, నీరశించి పోతారు అనే అపోహ వుంది కానీ రక్త దానం వలన ఎలాంటి బలహీనత, నీరసం సంభవించదని ఎప్పటి లాగే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. 18 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతులు ప్రతి 3 నెలలకు ఒకసారి రక్త దానం చేయవచ్చని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేసినట్లయితే అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. వికారాబాద్ జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు సిబ్బంది 20 మంది రక్త దాతల నుండి రక్తం సేకరించారు. అనంతరం డి ఎం హెచ్ ఓ రక్త దాతలకు ప్రశంసపత్రం అందచేశారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, డిప్యూటీ డిప్యూటీ డిఎంహెచ్ఓ జీవరాజ్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మైనారిటీ చైర్మన్ సర్ఫరాజ్ నవాజ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ యాదగిరి, కౌన్సిలర్ మోముల రాజు ఇతర నాయకులు, డీఎంహెచ్ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పెండింగ్ పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 14(ప్రజా జ్యోతి):
అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు ఎక్కడైతే పెండింగ్ ఉన్నా పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలనీ, ప్రతి స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ జరగాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం టేలి కాన్ఫరెన్స్ ద్వారా



మాట్లాడుతూ అమ్మఆదర్శ పాఠశాలల పెండింగ్ ఉన్న పనులను త్వరిత గతి న పూర్తి చేయాలనీ అన్నారు. ముఖ్యంగా మిషన్ భగీరథ సర్వే పనులు టీమ్ లను ఏర్పాటు చేసి త్వరగా పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఇంకా పూర్తి కాని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన త్రాగు నీరు ,మైనర్, మెజర్ రిపేర్స్, టాయిలెట్స్, విద్యుదీకరణ, టాయిలెట్స్ ఏర్పాటు పనులు పూర్తి చేయాలనీ ఆదేశించారు. బడిబాట, టెక్ట్స్ బుక్స్,నోట్ బుక్స్ ప్రభుత్వ పాఠశాలల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకు చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనలో భాగంగా పాఠశాల లో చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్ మేజర్ రిపేర్లు, బాలికల కోసం టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తయినవి, ఇంకా ఎన్ని చేయ వలసినవి ఉన్నవి, అధికారులను మండలం వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. బడి బాట కార్యక్రమం క్రింద ముఖ్యంగా బడి ఈడు పిల్లలు బడిబాట పట్టేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏం పి డి ఓ లు , ఏం ఇ ఓ లు, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్లు ,అంగన్వాడి సూపర్వైసర్లు, ఏ పి ఏం లు, సి సి లు , మండల ప్రత్యేక అధికారులు బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున చేరేటట్లు ఏం ఇ ఓ లు, ప్రదానోపాధ్యాయులు చూడాలన్నారు. అదేవిదంగా పాఠశాలల ప్రారంభం రోజున టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్ ప్రతి స్కూల్ లో పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. ఈ టేలి కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఎ శ్రీనివాస్, డిఈఓ రేణుకదేవి, ఏం పి డి ఓ లు, జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్'ను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మౌలాలి, జూన్ 14, (ప్రజాజ్యోతి): అనారోగ్యం తో బాధపడుతున్న నిరుపేదలు'సీఎంఆర్ఎఫ్'ను సద్వినియోగం చేసు కోవాలని మల్కాజిగిరి శాసన సభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. మౌలాలి డివిజన్ పరిధి లోని సాయినాథాపురంకు చెందిన నవీన్ కుమార్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. బీఆర్ ఎస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య ద్వారా బాధితు డి పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి వెంటనే స్పందించారు. మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం బాధితుడి చేత సీఎంఆర్ఎఫ్ (సీఎం సహాయ నిధి)కి దరఖాస్తు చేయించి, రిఫర్ చేశారు. దరఖాస్తును పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి, బాధి తుడి వైద్య చికిత్స కోసం రూ 60,000 మంజూరు చేశారు. సంబంధిత ఎల్ ఓ సీ పత్రాలను శుక్రవారం ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో బిఆర్ ఎస్ నాయకులతో కలిసి బాధితుడి కుటుంబీకు లకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగ పడు తుందన్నారు. అర్హులైన పేదలు దీనిని సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య చికిత్స కోసం తమకు ఆర్థిక సహాయం అంద చేసినందుకు బాధితుని కుటుంబీకులు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.



## ఈ నెల 15 నుంచి న్యాయవాదులకు
# రాష్ట్ర స్థాయి వృత్తి శిక్షణ తరగతులు



**గోదావరిఖని , జూన్ 14(ప్రజాజ్యోతి)** హైదరాబాదులో ఈ నెల 15 నుంచి 16 వరకు న్యాయవాదులకు రాష్ట్ర స్థాయి వృత్తి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆలిండియా లాయర్స్ (ఏ ఐ ఎల్ యూ) యూనియన్ నాయకులు తెలిపారు. శుక్రవారం గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు రెండు రోజుల పాటు రాష్ట్రస్థాయి వృత్తి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం శిక్షణ తరగతుల వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఏ ఐ ఎల్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేంద్ర కమిటీ సభ్యురాలు చందాల శైలజ,గోషిక ప్రకాశ్ ,ఎరుకల ప్రదీప్ కుమార్, సానం మురళీ భాను, కృష్ణ ,దాదా సలాం, రేష్మ ,సుజాత, షానవాజ్ ,ప్రవళిక ,మార్కాపురం తిలక్ పాల్గొన్నారు.

## రామగుండంను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

– వ్యాయామంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

– ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని జూన్ 14(ప్రజాజ్యోతి)** రామగుండం నియోజకవర్గాన్ని ప్రజల సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఎమ్మెల్యే నిధుల నుండి (సీడీఏఎఫ్) రూ.15 లక్షలతో ఏర్పాటు చేశారు. శుక్రవారం స్టేడియంలో జరిగిన కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై జిమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో వాకర్స్ కు ఇచ్చిన హామీ మేరకు జిమ్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా మార్చేందుకు కృషి చేఇస్తామని అందుకు అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆరు గ్యారంటీలను అమలుచేస్తూ ప్రజాపాలనను కొనసాగిస్తామన్నారు. ఈ ఓపెన్ జిమ్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలనికోరారు. అనంతరం స్టేడియం వాకర్స్ టీం సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా స్టేడియంలోని వాకర్స్ , సీనియర్ సిటిజన్ మరియు యువక్రీడాకారులకు రాజ్ ఠాకూర్ ఉడకబెట్టిన గుడ్లు, అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి,మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, ముస్తఫా, బాలరాజ్ కుమార్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై
# వైద్య సిబ్బంది అప్రమత్తతో ఉండాలి

– ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్



**రామగిరి, జూన్ 14 (ప్రజాజ్యోతి) :** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ అరెల్లీ దేవక్క కొమురయ్య గౌడ్ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి సూచించారు. శుక్రవారం బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల పట్ల అనుసరించాల్సిన విధానాలపై కో–ఆర్డినేషన్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పుల వల్ల సాధారణ జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రాబోయే వర్షాకాలనికి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టేల కృషి చేయాలన్నారు. వానకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులను ఆదిలోనే అడ్డుకట్ట వేసేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ఒకవేళ ఎక్కడైనా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడినట్లు సమాచారం వచ్చిన వెంటనే రంగంలోకి దిగి చికిత్స అందించేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. వ్యాధుల వ్యాప్తి కారకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈగలు, అపరిశుభ్రత, నిల్వ నీరు, మురుగునీరు, దోమకాటుతో అతిసార, కామెర్లు, టైఫాయిడ్, మలేరియా, కలరా డెంగీ తదితర వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయని వీటిపై ప్రజలను అప్రమత్తం చేయలన్నారు. గ్రామాల్లో వ్యర్థపు నీరు వీధుల్లోకి విడిచిపెట్టకుండా ఇంకుడుగోతులు తవ్వుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శైలజా రాణి, వైద్యాధికారి ప్రవీణ్, ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రుణమాఫీ కొందరికే.. షరతులు, కోతలు విధించే యోచనలో కాంగ్రెస్ సర్కార్

– పీఎం కిసాన్ నిబంధనలను రుద్దితే సగం మందికి రానట్టే – 37 లక్షల మంది అన్నదాతలు పథకానికి దూరం

– ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, ఐటీ రిటర్న్ దాఖలు – చేసేవారు రుణమాఫీకి దూరమయ్యే అవకాశం తెలంగాణ అసెంబ్లీ

– ఎన్నికల సమయంలో అందరికీ ఇస్తామని హామీ – ఇప్పుడేమో నిబంధనలు మార్చి కోతపెట్టే యత్నం

– హామీల భారం మోయలేక కొర్రీలు పెట్టే పనిలో



**శంకరపట్నం జూన్ 14 (ప్రజా జ్యోతి)** తెలంగాణలో రైతుల రుణమాఫీ రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామంటూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. తొలుత డిసెంబర్ 9నే చేస్తానని నమ్మబలికి.. ఆ తర్వాత తేదీలు మార్చుకుంటూ వచ్చింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ హామీని మళ్లీ ప్రస్తావిస్తూ.. ఆగస్టు 15కల్లా రుణమాఫీ చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఊరూరా దేవుళ్లపై ఒట్లు కూడా వేశారు. తీరా ఓట్లపండుగ పూర్తయ్యాక.. పథకానికి నిబంధనలు రూపొందించే పనిలో ప్రభుత్వం నిమగ్నమైంది. కొర్రీలు విధించి, కోతలు పెట్టి హామీల భారం తగ్గించుకు నేందుకు సిద్ధమైందని సమాచారం. తెలంగాణపార్లమెంట్ ఎన్నికల అక్కర తీరడంతో కాంగ్రెస్ ప్రభుత్వం హామీల భారాన్ని తగ్గించుకునే పనిలో పడింది. రూ.2లక్షల రైతు రుణమాఫీని కొందరికే వర్తింపజేసేలా కొత్త నిబంధనలను వర్తింపజేసే ఆలోచన చేస్తున్నది. రుణమాఫీలో కోతలు పెట్టి, షరతులు వర్తింపజేసి ‘మమ’ అనిపించేందుకు సిద్ధమవుతున్నది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, ఐటీ రిటర్న్ దాఖలు చేస్తున్న వ్యక్తులు తదితరులంతా రుణమాఫీకి దూరమయ్యే అవకాశం ఉన్నది. ఆగస్టు 15లోగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో అందుకు అవసరమైన నిధులను సమకూర్చుకోవడం, విధి విధానాల ను రూపొందించడంపై దృష్టి సారించిన కాం గ్రెస్ ప్రభుత్వం ‘అర్హుల’ సంఖ్యను కుదించేందుకు మార్గాలను అన్వేషిస్తున్నట్టు తెలిసింది. కేంద్రం అమలుచేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం నిబంధనలను రైతు రుణమాఫీకి వర్తింపజేసేందుకు సూ త్రప్రాయంగా నిర్ణయించినట్టు తెలిసింది. పీఎం కిసాన్ నిబంధనలను అడ్డంపెట్టుకుంటే దాదాపు 37 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాల్సిన అవసరం ఉండదని భావిస్తున్నట్టు సమాచారం. పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్రం రైతులకు ఏటా రూ.6 వేల పెట్టుబడి సాయం అందిస్తున్నది. ప్రభుత్వ ఉద్యోగులు, పన్ను చెల్లించే ప్రైవేటు ఉద్యోగులు, వ్యక్తులు, రాజ్యాంగబద్ధమైన పదువుల్లో ఉన్నవారికి ఈ పథకం వర్తించదు. ఈ షరతుల కారణంగా రాష్ట్రంలోని సగానికిపైగా రైతులకు పీఎం కిసాన్ సాయం అందడం లే దు. కేంద్రం ఇస్తున్నది చాలా చిన్న మొత్తం కావడం, ఆ ఆరువేలనే మూడు విడతలుగా ఇస్తుండటంతో నష్టపోతున్న రైతులు కూడా దానిని సీరియస్‌గా తీసుకోవడం లేదు. మరోవైపు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు ద్వారా ప్రతి సీజన్‌లో సుమారు 70 లక్షల మంది రైతులు తమకు ఉన్న మొత్తం వ్యవసాయ భూమికి పెట్టుబడి సాయం పొందుతున్నారు. కానీ, పీఎం కిసాన్ పథకం కింద 33 లక్షల మంది రైతులకే ఏడాదికి ఆరువేల చొప్పున పొందుతున్నా రు. రైతుబంధును పొందుతున్నవారిలో 37 లక్షల మంది రైతులు పీఎం కిసాన్ పథకాన్ని పొందలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో రుణమాఫీకి పీఎం కిసాన్ నిబంధనలు అమలు చేస్తే రాష్ట్రంలోని సుమారు 37 లక్షల మందికి రుణమాఫీ కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం,భారం మోయలేక రైతులకు కోతలు రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో అసలు ఎంతమంది రైతులకు, ఎంత మొత్తం రుణమాఫీ చేయాల్సి వస్తుందనే అంశంపై ప్రభుత్వం కసరత్తు చేసింది. రుణమాఫీకి సుమారు రూ.35 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి,రేవంత్‌రెడ్డి స్వయంగా వెల్లడించారు. ఆగస్టు 15లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుమార్లు దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. అది కూడా మొత్తం రూ.2 లక్షల రుణాన్ని ఒకే దఫాలో మాఫీ చేస్తామని ప్రకటించారు. అయితే, రుణమాఫీకి అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవడంలో విఫలమవుతున్న ప్రభుత్వం.. కోతలు విధించడం మీద దృష్టి సారించినట్టు తెలుస్తున్నది. ఏదో కొందరు రైతులకు మాత్రమే ‘మమ’ అనిపించి, రుణమాఫీ చేశామంటూ ప్రచారం చేసుకొనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. షరతులు లేకుండా గత ప్రభుత్వం రుణమాఫీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండుసార్లు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతి రైతుకు రూ.లక్ష వరకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేసింది. ఇలా 2014లో 35.31 లక్షల మంది రైతులకు చెందిన రూ.16,144 కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. ఆ తర్వాత 2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 23 లక్షల మంది రైతులకు చెందిన రూ. 13 వేల కోట్ల రుణాలను మాఫీ చేసింది. అయితే ఎన్నికల కోడ్ రావడం, ఇతర సమస్యలతో మరికొంత మందికి రుణమాఫీ చేయలేకపోయింది. ఈ విధంగా 2014, 2018లో మొత్తం 58 లక్షల మంది రైతులకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేసింది. ఇందుకోసం రూ.29,144 కోట్లను వెచ్చించింది. దీంతో ఆయా రైతులు బ్యాంకుల వద్ద తాకట్టుపెట్టిన పొలాలను విడిపించుకుని రుణ విముక్తులయ్యారు. గతంలో కేంద్రంలోని మన్మోహన్‌సింగ్ ప్రభుత్వమైనా, ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వమైనా ఎటువంటి షరతులు లేకుండానే రైతులకు పంట రుణమాఫీ చేయడం విశేషం.

# ఆరేళ్ల పాపపై అత్యాచారం

– పెద్దపెల్లి జిల్లాలోని సంచలనం రేపుతున్న ఘటన – నిందితున్ని ఎన్కొంటర్ చేయాలని స్థానికుల డిమాండ్









**సుల్తానాబాద్ జూన్ 14 (ప్రజా జ్యోతి)** ఆరేళ్ల బాలికపై ఓ వ్యక్తి పైశాచి గా అత్యాచారం చేసి ఆపై హతమార్చిన ఘటన సుల్తానాబాద్ మండల పరిధి కాట్నపల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మధ్యప్రదేశ్ ప్రాంతానికి చెందిన బలరాం ఆరు సంవత్సరాలుగా కాట్నపల్లిలోని మహిత రైస్ మిల్లు డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆసిఫాబాద్ జిల్లా దాయిగాం గ్రామానికి చెందిన మహేష్ దంపతులు వారం రోజుల కిందట కట్నపల్లిలోని మమత రైస్ మిల్లులో పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. వాళ్లకు ఓ ఆరేళ్ల పాప కూడా ఉంది. అయితే, మధ్యప్రదేశ్ కూలీ బలరాం కళ్లు ఆ పాపపై పడ్డాయి. దీంతో గురువారం రాత్రి ఇంట్లో తల్లి పక్కనే నిద్రిస్తున్న సమయంలో పాపను బలరాం నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి ఒడిగట్టలాడు. బాలిక బ్రతికి ఉంటే విషయం ఎక్కడ బయటకు వస్తుందోనని భావించిన బలరాం స్పాట్లోనే గొంతు నులిమి దారణంగా హతమార్చాడు. బోరున కన్న కూతురి మృతదేహంపై పడి బోరున విలపించారు పోలీసులు నిందితుని అదుపులోకి తీసుకొని పాపను పోస్టుమార్టం నిమిత్తం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తమ కూతురిని హత్య చేసిన వాడిన ప్రాణాలతో వదలకూడదని, వెంటనే ఎన్ కౌంటర్ చేయాలని బాలిక తల్లిందండ్రులు, గ్రామస్తులు ఆందోళన చేపట్టారు

## సోషల్ మీడియాలో
# “అసత్య ప్రచారాలపై” ఏసీపికి ఫిర్యాదు

కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట,జూన్14 ( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ నియోజకవర్గంలోని కొందరు బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్ పై హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ పై అసత్య ఆరోపణలు చేస్తూ, కించపరిచే విధంగా మాట్లాడుతూ పోస్టులు చేస్తున్నారని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి కి ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కొల్లూరు కిరణ్ సొల్లు బాబు మాట్లాడుతూ గత 10 రోజులుగా కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి సోషల్ మీడియా లో నిరాధారమైన ఆరోపణలు చేస్తూ అవినీతికి పాల్పడినట్లు అసత్యపు ప్రచారాలు చేస్తు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ గురించి ఓట్ల రాజకీయం చేస్తున్నారని సోషల్ మీడియాలో పోస్టులను వైరల్ చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆరోపిస్తూ లిఖితపూర్వకంగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు....ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్, సొల్లు బాబు, మేకల తిరుపతి, కొలిపాక శంకర్, నేరేళ్ళ మహేందర్ గౌడ్, సందమల్ల బాబు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జి చల్లూరి రాహుల్, లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత, ఆలేటి సుశీల, పుల్ల రాధ, యండి కరీమా, లక్ష్మీ, దుబాసి బాబు, కుర్ర శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్, సమ్మెట సంపత్, తాళ్ళపెల్లి రమేష్, బండారి సదానందం, మోరె తిరుపతి తదితరులు పాల్గొన్నారు...

## ఇద్దరూ మావోయిస్టు దంపతుల లొంగుబాటు



**ప్రజాజ్యోతి కరీంనగర్ క్రైమ్:** అటవీ ప్రాంతానికి చెందిన మావోయిస్టు పార్టీ దంపతులు శుక్రవారం పోలీసుల ముందు లొంగిపోయారు. వీరిరువురు పార్టీలో కీలకమైన కమిటీల అనుబంధ సంఘాల్లో పనిచేస్తున్న వీరు శుక్రవారం పోలీసుల ముందు లింగిపోయారు. వరంగల్ ఇన్చార్జి సిపి గా వ్యవహరిస్తున్న కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి ఈ మేరకు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. కేంద్ర కమిటీ సభ్యుడు, తెలంగాణ ఇన్చార్జి వద్ద సెంట్రల్ కమిటీ మెంబర్ గా పనిచేస్తున్న తిక్క సుస్మిత అలియాస్ చైతే, ప్రొటెక్షన్ కమిటీ సభ్యునిగా పనిచేస్తున్న మడకం దూల అలియాస్ దూలాలు లొంగిపోయారు. సుస్మిత వరంగల్ సమీపంలోని హాసన్ పర్తి మండలం సుధాంపల్లి నివాసికగా ఆమె తండ్రి తిక్క సుధాకర్ మావోయిస్టు పార్టీ సానుభూతిపరుడిగా పనిచేస్తున్న క్రమంలో ఇంటర్మీడియట్ చదువుతుండగా పార్టీకి ఆకర్షితులయ్యారు. 2016లో చత్తీస్గడ్ లోని బీజాపూర్ జిల్లా కోమటిపల్లి అటవీ ప్రాంతంలో బడే చొక్కా రావు అలియాస్ దామోదర్ సమక్షంలో పార్టీలో చేరింది. చత్తీస్గఢ్లోని సుక్మా జిల్లా పర్య నివాసి అయిన మడకం దూల అలియాస్ దూల ఐదవ తరగతి వరకు చదువుకున్నాడు. 2008లో మొవయిస్టు పార్టీలో చేరిన తన అన్న ఐయ్యేత ను చూసి ఆకర్షితుడయ్యాడు. 2017లో ఏరియా కమిటీ మెంబర్గా జోగి ప్రోత్సాహంతో సిపిఐ మావోయిస్టు పార్టీలో చేరాడు. పార్టీలో పనిచేస్తున్న వీరిద్దరికీ పరిచయం ఏర్పడడంతో 2020 మార్చ్ 30న పెళ్లి చేసుకున్నారు. వీరికి నాలుగు లక్షల చొప్పున రివార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసిపి పి తిరుమల్, అసలు పర్తి ఇన్స్పెక్టర్ జె సురేష్ పాల్గొన్నారు.

## అక్టోబరులో స్థానిక సంస్థల ఎన్నికలు?

**శంకరపట్నం, జూన్ 14 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. రుణమాఫీ, బిసి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయ్యాక అక్టోబరులో ఈ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియగానే బిసి రిజర్వేషన్లపై చర్చించనున్నట్లు టాక్. ప్రజలకు ఇబ్బందులు లేకుండా స్థానిక సంస్థఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## బేగంపేటలో 900 లీటర్ల గుడుంబా ధ్వంసం



**రామగిరి, జూన్ 14 (ప్రజాజ్యోతి) :**మండలంలోని బేగంపేట గ్రామంలో గుడుంబా బట్టి లపై శుక్రవారం రామగుండం కమిషనరేట్ ఏరియా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. రామగుండం కమిషనర్ పి.శ్రీనివాసులు ఆదేశాలతో సీఐ రమేష్ బాబు, ఎస్సై కటికే రవి ప్రసాద్, రాజేష్ ఆధ్వర్యంలో 900 లీటర్ల గుడుంబా బట్టీలను ధ్వంసం చేశారు. నమ్మదగిన సమాచారంతో బేగంపేట్ క్రషర్ ఏరియాల గుట్టలలో గుడుంబా బట్టి లను ఏర్పాటు చేశారని సమాచారం పోలీసులకు అందింది. ఈ బట్టిలను ధ్వంసం చేసి గుడుంబాను పారబోశారు. పోలీసులను చూసి నిర్వాహకులు పారిపోయారు. ఈ దాడులతో టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ సంగం రాజేందర్, శ్రీనివాస్, మల్లేష్, మహేందర్, శేఖర్ లు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఉన్నత
# పాఠశాల గద్దపాకలో నోట్ బుక్స్

వైస్ ఎంపీపీ



**శంకరపట్నం, జూన్ 14 ( ప్రజా జ్యోతి):** శంకరపట్నం వైస్ ఎంపీపీ పులి కోట రమేష్ చేతుల మీదుగా గద్దపాక ప్రాథమిక ఉన్నత పాఠశాల శుక్రవారం స్కూలు విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది మరియు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడుతూ ఆకాశమే హద్దుగా అక్షరమే ఆయుధంగా మలుచుకుని మంచి విద్యావంతులు కావాలని విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చినారు ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రమేష్ టీచర్లు స్కూల్ చైర్మన్ పావని స్వరూప అంగనవాడి టీచర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ



**జమ్మికుంట,జూన్14( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తల్లిదండ్రులకు భారం కాకుండా ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యనిఫామ్ అందిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తల్లిదండ్రులు విద్యార్థులని ప్రభుత్వ పాఠశాలలకు పంపి మంచి విద్యను పొందాలని ఈ సందర్భంగా సూచించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు కుసుమ రాజమౌళి, ఉడుత ప్రణయ్,పాకాల మధుకర్ రెడ్డి, రాసపల్లి ఓదెలు,ప్రేమ్, చాంద్ తదితరులు పాల్గొన్నారు...

## ధరణి పెండింగ్ దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలి: సీసీఎల్ నవీన్ మిత్తల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 14, ప్రజాజ్యోతి:

ధరణి పెండింగ్ దరఖాస్తులపై శుక్రవారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యపేట నల్గొండ జిల్లా కలెక్టర్లతో సీసీఎల్ నవీన్ మిత్తల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి? తాజా దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? ధరణి సమస్యల సమగ్ర వివరాలను సీసీఎల్ నవీన్ మిత్తల్ కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ధరణి సమస్యల పరిష్కరించేందుకు చేపట్టాల్సిన మార్గాలపై ఆయన తగిన సూచనలు చేశారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నిటిని వారం రోజుల్లోగా పూర్తి చేయాలని



కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ జిల్లాలో 3851 ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, జిల్లా యంత్రాంగమంతా పార్లమెంట్ మరియు పట్టభద్రుల ఉప ఎన్నిక ల విధుల్లో నిమగ్నమై ఉన్నందువలన దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల్లో 80 శాతం విచారణలు పూర్తి అయినయని, మిగిలిన 20 శాతం రానున్న రెండు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. వారం రోజుల్లోగా పూర్తిస్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ నందు అనంతరం కలెక్టర్ ఆర్డీవోలు, తాసిల్దార్లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ దరఖాస్తులన్నిటిని త్వరితగతిన విచారణ జరిపి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. రానున్న వారం రోజుల్లో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, డిఆర్ఓ రవీందర్ నాథ్,అన్ని మండలాల తాసిల్దార్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 323 వాహనాలకు వేలంపాట

కొత్తగూడెం, జూన్ 14, ప్రజాజ్యోతి

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన మరియు అన్ క్లెయిమ్డ్ గా నిర్ధారించబడిన 323 వాహనాలను ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల



మేరకు ఈ నెల 27వ తారీఖున వేలంపాట నిర్వహించనున్నట్లు ఎంటిఓ ఓ.సుధాకర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో సీజ్ చేసిన, వదిలివేయబడిన వాహనాలను వాటి యజమానులు తిరిగి పొందకపోవడంతో ఇట్టి వాహనాలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఉ ంచడమైనదని తెలిపారు. ఇందులో 306 ద్విచక్రవాహనాలు, 17 ఆటో/కార్లు మొత్తం 323 వాహనాలు ఉన్నాయని పోలీస్ శాఖకు సంబంధించి కాలం చెల్లిన టైర్లు, బ్యాటరీలు మరియు స్పేర్ పార్ట్స్ నకు ఈనెల 27వ తారీఖున ఉదయం 10 గంటల నుండి వేలంపాట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వేలం వేయనున్నట్లు ఎంటిఓ తెలియజేసారు. వేలంపాటలో పాల్గొనడానికి ఆసక్తి కలవారు 8712682145 నెంబర్ కి ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

## కాంగ్రెస్ గెలుపుకు నవీన్ నాయక్ కృషి మరువలేనిది.

**శ్రీ వెంకటేశ్వర దేవాలయ (సంత) చైర్మన్ అడ్డగోడు ఐలయ్య**

కారేపల్లి, జూన్ 14, ప్రజా జ్యోతి:

అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ముఖ్య అనుచరుడు, యువజన కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ నవీన్ నాయక్ చేసిన కృషి మరువలేనిదని కారేపల్లి శ్రీ వెంకటేశ్వర



స్వామి(సంత) దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య కొనియాడారు. కారేపల్లి మండలం పోలంపల్లి లో శుక్రవారం యువజన కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ నవీన్ నాయక్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంత చైర్మన్ మాట్లాడుతూ నవీన్ కు కాంగ్రెస్ పార్టీలో ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఆయన చేసే సేవా కార్యక్రమాలే ఆయనను ఉన్నత స్థానానికి తీసుకువెళ్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి (సంత) చైర్మన్ అడ్డగోడ ఐలయ్య తోపాటు సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుగులోత్ భీముడు నాయక్ , గుగులోత్ బాబు , బోడ సెట్ రామ్, అజ్మీరా వీరన్న, మైనార్టీ నాయకుడు గౌస్, గుగులోత్ వంశీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రగ్బీ క్రీడ పోటీలకు కెజిబివి విద్యార్థిని ఎంపిక

ముదిగొండజూన్ 14(ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర లెవెల్ ఐదోవ రగ్బీ సెవెన్స్ ఛాంపియన్షిప్ పోటీలు 2024- 25 సంవత్సరానికి ఈనెల 11,12 తేదీల్లో హైదరాబాద్ జింఖానా ఫుట్బాల్ గ్రౌండ్లో జరిగిన రగ్బీ క్రీడా పోటీల్లో మండల పరిధిలో న్యూలక్ష్మీపురం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని చల్లగొండ అభినయ జిల్లా తరపున పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ రగ్బీ పోటీలకు ఎంపికైందని కెజిబివి ఎస్ఓ బండారి ఇందిరా శుక్రవారం తెలిపారు. ఈనెల 19,20 తేదీల్లో మహారాష్ట్ర పూణే బల్లెవాడ చత్రపతి శివాజీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు జరిగే జాతీయస్థాయి రగ్బీ క్రీడ పోటీలలో పాల్గొనున్నదని ఆమె చెప్పారు.జాతీయస్థాయి రగ్బీ క్రీడ పోటీలకు ఎంపికైన సిహెచ్ అభినయను ఎస్ఓ బండారు ఇందిరా,పీఈటి ఏ నిర్మలతోపాటు, ఉపాధ్యాయునిల బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# అడ్డగోలుగా దోచేస్తాం..ఆపేదెవారు..?

**మేము చెప్పిన రేటుకు కొనల్సిందే..**

**సిండికేట్ గా ఏర్పడిన మాంసపు దుకాణదారులు**

**పేపర్ రేటు పై రూ.40 నుండి రూ.50 అదనంగా వసూలు చేస్తున్నారా..?**

**మాంసపు ప్రియుల జేబులకు చిల్లు**

**అధికారులు కట్టడి చేస్తారా... గమ్ముగా ఉంటారా..?**

అశ్వారావుపేట,జూన్14, ప్రజాజ్యోతి:

చికెన్ రేటును ఎలా నిర్ధారిస్తారు..

ప్రతిరోజు మండల స్థాయి నుంచి నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఉన్న మాంసపు దుకాణదారుల సంఘాలు, పౌల్ట్రీ సంఘాలు రాష్ట్రస్థాయిలో రేటును నిర్ణయించి వాటిని పత్రికలలో ప్రచురిస్తయని అందరికీ తెలిసిన విషయమే కానీ అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో మాత్రం పత్రికలలో వచ్చిన రేటుకు సంబంధం లేకుండా 30 నుంచి 40 రూపాయలు అదనంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అందుకోసం మాంసపు దుకాణదారులు ఒక సిండికేట్ గా ఏర్పడి ఈ దందాకు తెర లేపినట్టు పలువురు ఆరోపిస్తున్నారు.

**వృద్ధాలతోను ఇబ్బందులేన్నో**

మాంసం దుకాణదారులు మాంసాన్ని విక్రయించగా మిగిలినటువంటి వృద్ధాలను చేపలకు ఆహారంగా వేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రాంతం నుండి కొందరు ఇక్కడికి వచ్చి వృద్ధాలను తీసుకెళ్తున్నట్లు సమాచారం.. అలా తీసుకెళ్లే వృద్ధాలను కొన్ని సమయాలలో ఒకరోజు ,రెండు రోజులు ఉంచాల్సి





వస్తే దుకాణాలు రహదారి పక్కన ఉండడంతో విపరీతమైన వాసన వస్తుందని స్థానికులు పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ విషయాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం..

**పేపర్ రేట్ మీద రూ.10 మాత్రమే అదనంగా అమ్ముతున్నాం.. హేమంత్ మాంసం దుకాణదారుల సంఘం మండల అధ్యక్షుడు**

మాంసం రేటు ప్రతిరోజు మారుతూ ఉంటుందని ఏ రోజు రేటు ప్రకారం చూసి రూ.10 మాత్రమే అదనంగా అమ్ముతున్నట్లు మాంసం దుకాణం దుకాణదారుల సంఘం మండల అధ్యక్షుడు హేమంత్ తెలిపారు. కోళ్ల తరుగు పోతుందని అందువలన ఆదనంగా అమ్మవలసిన అవసరం వస్తుందన్నారు. దుకాణాలు అద్దెకు తీసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నామని, ఖర్చులు కూడా బాగా పెరిగాయని అంతేగాని వినియోగదారులను ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశం తమకు లేదన్నారు.

**పశు సంవర్ధక శాఖకు లిఖితపూర్వకంగా లేఖ రాస్తాం: హరికృష్ణ.. పంచాయతీ కార్యదర్శి**

గత కొద్దిరోజులుగా మాంసపు దుకాణాదారుల విషయంలో జరుగుతున్న పరిణామాలు తమ దృష్టికి వచ్చాయని మాంసం నాణ్యతను పరిశీలించటం,

> గత కొంతకాలంగా నియోజకవర్గ కేంద్రంలో మాంసం దుకాణాదారుల వ్యవహార శైలి చర్చసనీయంగా మారింది. ముఖ్యంగా చికెన్ విక్రయించే మాంసాల దుకాణదారులు నిర్దిష్ట ఖరీదు లేకుండా ఇష్ట రీతిన అధిక ధరలకు అమ్ముతున్నట్లు మాంసప్రియులు గగ్గోలు పెడుతున్నారు. మాంసపు దుకాణాదారులందరూ ఒక యూనిటీగా ఏర్పడి సిండికేట్ల మాదిరి వ్యవహరిస్తు అడ్డగోలుగా తోచేస్తాం మమ్మల్ని ఆపేదెవరు అనే రీతిలో దందా కొనసాగిస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఎవరైనా ఒకరిద్దరూ ఆ యూనిటిలో లేకుండా కనిష్ట ధరకు మాంసం విక్రయిస్తే వారిపై సామూహిక దాడులకు కూడా వెనకాడడం లేదనేది రెండు మూడు రోజులుగా జరుగుతున్న సంఘటనలు చూస్తే తెలుస్తుంది. మేము చెప్పిన రేటుకు కొనాల్సిందే ..అనేలా మాంసపు దుకాణదారుల వ్యవహార శైలి ఉండడం అధికారులు వారిపై ఎటువంటి చర్యలకు తీసుకోకపోవడంతో మరింత రెచ్చిపోతున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

సమగ్ర విషయాలపై పశుసంవర్ధక శాఖకు లిఖితపూర్వకంగా లేఖ రాస్తామని గ్రామ పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ తెలిపారు. కోళ్ల వృద్ధాలను బహిరంగ ప్రదేశాలలో వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అలానే కోళ్ల వృద్ధాలను నిలువచేసి, దుర్వాసన వచ్చేలా దుకాణదారులు వ్యవహరిస్తే వారి లైసెన్సు రద్దు చేసేందుకు కూడా వెనకడమన్నారు. మాంసం నిర్దిష్ట రేటును నిర్ణయించటం, వంటి అంశాలు తమ పరిధిలోవి కావని అయినప్పటికీ వినియోగదారులు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## రాజకీయాల్లో అద్భుతం సృష్టించారు

**పవన్ కళ్యాణ్ అంటేనే భరోసా.. భద్రత.. మున్నూరు కాపు సంఘం నాయకులు**

**పవన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వేల అమ్మా సేవాసదనంలో అన్నదానం**

అశ్వారావుపేట,జూన్14, ప్రజాజ్యోతి:

పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్, ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో అశ్వారావుపేట మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గం కేంద్రంలోని అమ్మ సేవాసదనంలోని



అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ యు వి ఎస్ ప్రకాష్ రావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో అద్భుతం సృష్టించారని, మరింత ఉన్నత శిఖరాలకు ఆయన చేరుకోవాలని ఆకాంక్షించారు.

మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి తాడేపల్లి రవి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అంటేనే భరోసా... భద్రత అనే నానుడి ప్రజల్లో ఉందని అది నిజం చేసేందుకు పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు పవన్ కళ్యాణ్ అనుక్షణం పరితపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు చిన్నంశెట్టి సత్యనారాయణ, కురిసెట్టి నాగబాబు నాయుడు,



కొట్టే శ్రీనివాసరావు, వాస ఏసుబాబు, కట్టా శ్రీనివాసరావు, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ డేగల రామచంద్రరావు, దండబత్తుల నరేష్,చిక్కం గోపాలకృష్ణ, తోట దుర్గారావు, తిరుమల శెట్టి అప్పారావు, కొల్లు రమేష్, మాసబత్తుల శ్రీను, పసుపులేటి ఫణీంద్ర, తరిగొప్పుల సూర్యనారాయణ ,నరాల శ్రీనివాసరావు, కోట బాలు, బండి సురేష్, బసవ రవి, ఆశ్రమ నిర్వాహకులు పసుపులేటి అనసూయ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయురాలైన ఎమ్మెల్యే

సత్తుపల్లి, జూన్ 14(ప్రజాజ్యోతి ఆర్ సి):

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రేగళ్లపాడు గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్ బడిబాట కార్యక్రమంలో శుక్రవారం



పాల్గొన్నారు. మొదటగా అంగన్వాడి సూపర్వైజర్ రజిని ఆధ్వర్యంలో 5 ప్లస్ చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించగా వారికి స్వయంగా పలక ల ద్వారా అ ఆ లు రాసి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బేసిక్స్ అనేవి కచ్చితంగా ఉండాలని ఈ బేసిక్స్ వలన చిన్నారులకు భవిష్యత్తు పునాది ఏర్పడుతుందని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు యూనిఫామ్ అందజేసినారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఈ స్థాయిలో ఉన్నానని గొప్ప వాళ్లంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదివినారని ప్రవేటు పాఠశాలలో లక్షలు లక్షలు ఫీజు చెల్లించే బదులు ప్రభుత్వ పాఠశాలలో సీఎం రేవంత్ రెడ్డి అనేక సౌకర్యాలు కల్పించారు .వీటిని ఉపయోగించుకోని విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పునాదులు వేసుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, సొసైటీలో గొప్పగా ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాములు ఎండిఓ నాగేశ్వరరావు కాంప్లెక్స్ హెచ్ఎం నక్క రాజేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రావు, శ్రీనివాసరావు ,సెక్రటరీ దినేష్,, అంగన్వాడీ టీచర్ పామర్తి నాగేశ్వరి కాంగ్రెస్ నాయకులు పల్లె రామకృష్ణ ,తమ్మిన రవి, వెచ్చా రాంప్రసాద్ తాటి మోహన్ రావు గుండు వీరభద్రం చింతా లక్ష్మీనారాయణ గంధం బాలకృష్ణ లతో పాటు చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గవర్నర్ ఆమోదిత ఉత్తమ రక్తదాత అవార్డు అందుకున్న ఆర్మీ రవి

**52 సార్లు రక్తదానం చేసినందుకు అవార్డుకు ఎంపిక**

**రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డు అందజేత.**

**భవిష్యత్తులో ఎక్కువ మందికి రక్తదానం చేయడమే నా లక్ష్యం: ఆర్మీ రవి**

తిరుమలాయపాలెం, జూన్ 14, ప్రజా జ్యోతి :

ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ నగరంలోని రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అందజేసిన రాష్ట్ర గవర్నర్ ఆమోదిత ఉత్తమ రక్తదాత అవార్డుకు ఆర్మీ రవి ఎంపిక. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. 52 సార్లు రక్తదానం చేసిన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుద్దవాగుతండాకు చెందిన ఆర్మీ రవి (బానోతు రవి) ని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఉత్తమ రక్తదాతగా ఎంపిక చేశారు. ఈ ఎంపికలో భాగంగా శుక్రవారం రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డుతో పాటు షీల్డ్ ను అందజేశారు. జూన్ 14న ఆర్మీ రవి పుట్టిన రోజు కావడంతో ఆడిటోరియంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆర్మీ రవి మాట్లాడుతూ 52 సార్లు రక్తదానం చేయడం సంతోషంగా ఉందని, ఎంతో మంది అత్యవసర చికిత్స పొందుతున్న వారికి రక్తదానం చేసి వారికి నా వంతుగా సహాయపడ్డాననే సంతృప్తి ఉందన్నారు. ఆర్మీ యూత్ ఆర్గనైజేషన్ పేరుతో ఎన్నో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి తలసేమీయా బాధితులకు రక్తదానం చేపిచ్చామని, భవిష్యత్తులో బ్లడ్ క్యాంపులు ఏర్పాటు చేసి ఎంతో మందికి రక్తదానం చేయ్యాలన్నది నా కోరిక అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, ఆరోగ్య శాఖ ముఖ్య



కార్యదర్శి ఆర్ వి కర్ణన్, గవర్నర్ కార్యలయ ముఖ్య కార్యదర్శి అజయ్ మిశ్రా, రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా చైర్మన్ చంద్రమోహన్, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లెడ్ బ్యాంకు ఇంచార్జ్ డాక్టర్ బాలు, బిఆర్ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బొడ మంచ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల రద్దీతో కాకర్లపల్లి రోడ్డు హాడల్

సత్తుపల్లి జూన్14 ప్రజా జ్యోతి ఆర్. సి.

డబల్ వాహనాలు వస్తే కచ్చితంగా ట్రబుల్ అన్నట్లు గా పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు లో ప్రత్యక్షంగా దర్శనమిస్తుంది.... నిత్యం బిజీగా ఉండే కాకర్లపల్లి రోడ్డు వాహనాలు రద్దీ పెరగడంతో పాదాచార్యులు వాహనదారులు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారు. సత్తుపల్లి నుండి పాల్వంచ రహదారి కావటంతో ఆపైన ఫుడ్ పార్క్ నిర్మాణం జరుగుతుండటంతో, పదుల సంఖ్యలో గ్రామాల్లో ఉండటంతో, నిత్యం



వందలాది వాహనాలు రాకపోకలు సాగుతుండటం వలన ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఏర్పడుతుంది. అంతేకాకుండా ఇటీవల పాఠశాలలు తెరుచుకోవడంతో, ఉదయం సాయంత్రం స్కూల్ బస్సులు తిరగటంతో విద్యార్థులు... మరోపక్క వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు ఏరువులు పురుగు మందులు ల కోసం ట్రాక్టర్ ద్వారా రాకపోకలు సాగిస్తుండటంతో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోయింది. డబల్ వాహనాలు వస్తే ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి రాకపోకలు క్లియర్ అయ్యేసరికి చాలా టైం పడుతుంది. అంతేకాకుండా వ్యాపార సముదాయాల ముందు ద్విచక్ర వాహనాలు పెట్టి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుంది. వ్యాపార దుకాణాల ముందు సరుకు వస్తే రోడ్డు మీద పెట్టి దింపుకోవడంతో రోజు రోజుకి ట్రాఫిక్ సమస్య పెరిగిపోతుంది. అధికారులు ,ప్రజాప్రతినిధులు ట్రాఫిక్ సమస్యను తీరిస్తే వాహనదారులకు, పాదచారులకు సమయం తో పాటు ప్రయాణం సులువుగా ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## నులి పురుగుల నివారణకు కృషి: వైద్యాధికారి అంకం అరుణాదేవి

ముదిగొండ జూన్ 14(ప్రజా జ్యోతి):

నులిపురుగుల నివారణకు కృషి చేయాలని పీహెచ్సీ వైద్యాధికారి అంకం అరుణాదేవి అన్నారు.జాతీయ డివర్మింగ్ రోజు సందర్భంగా అంగన్వాడి, ఆశ,వైద్యసిబ్బందికు అవగాహన సమావేశం ముదిగొండ పిహెచ్సిలో శుక్రవారం జరిగింది.ఈసమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.

వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈనెల 20న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఉన్నందున అన్ని పాఠశాల,అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు వారందరికి అల్బ%శ%డాజోల్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. గ్రామాల్లో డెంగ్యూ నివారణకు చర్యలు,జ్వరాలుపై సర్వే చేయాలని వైద్యాధికారి అరుణాదేవి చెప్పారు.ఈసమావేశంలో హెల్త్ సూపర్వైజర్ లత,ఏఎన్ఎంలు, అంగన్వాడి,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# 5 నెలల్లోనే ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి..**

ఆశాభావాన్ని తరుణ్ చుగ్ వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో బీజేపీ పరిస్థితి, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన అంశాలపై అరగంటకుపైగా చర్చించారు. తెలంగాణలో 8 పార్లమెంట్ స్థానాలను గెలిచిన బీజేపీ 35 శాతానికిపైగా ఓట్లు సాధించడంపట్ల సంతోషం వ్యక్తం చేసిన తరుణ్ చుగ్ నరేంద్రమోదీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలవల్లే ఇది సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేవలం ఐదు నెలల్లోనే విశ్వసనీయతను కోల్పోయిందని, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నిరాశను ఎన్నికల ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయని, అసెంబ్లీ ఎన్నికల్లో అలవికాని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తోందన్నారు. ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌పట్ల ప్రజల్లో ఉన్న ఆగ్రహానికి అద్దం పడుతున్నాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయిందని, కాంగ్రెస్ పార్టీకి బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయమనే విషయం కూడా పార్లమెంట్ ఫలితాలతో రుజువైందన్నారు.
మరోవైపు బండి సంజయ్ కు పలువురు నేతల నుండి అభినందనల పరంపర కొనసాగుతూనే ఉంది. ఈరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు కరీంనగర్ తోపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు సంజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సైతం సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన 2022 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు సైతం సంజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీలు సీతారాం నాయక్, బీవీ పాటిల్, మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వరరావు, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు, బీసీ కమిషన్ మాజీ సభ్యులు టి.ఆచారి, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, వీరేందర్ గౌడ్, జె.సంగప్పతోపాటు వివిధ మోర్చాలకు చెందిన నాయకులు సంజయ్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈఓకి వినతి

గద్వాల్ (ప్రజా జ్యోతి) జూన్ 14:
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్,పాఠశాలల పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,స్కూల్ డ్రస్సు,అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి,విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ..జిల్లా విద్యాశాఖ అధికారులు స్కూళ్లలో పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్స్ అమ్మకూడదని ఉత్తర్వులు జారీచేసిన,ప్రైవేట్ యాజమాన్యాలు



పట్టించుకోకుండా విచ్చలవిడిగా అమ్ముతున్నారు.ప్రభుత్వ బడులు బలపడాలంటే జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కార్పొరేట్,ప్రైవేటు పాఠశాలలను సీజ్ చేయాలి.
జిల్లాలో ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తు,అనుమతి లేకుండా నిర్వహిస్తున్న చర్యలు తీసుకోకుండా విద్యాశాఖాధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. ప్రైవేటు స్కూలు జిల్లాలో సంవత్సరానికి రెండు మూడు స్కూళ్లకు అధికారులు అనుమతి ఇవ్వడంతో మరి గవర్నమెంట్ స్కూల్ ఎప్పుడు బలపడేది,ప్రైవేట్ స్కూల్ యజమాని వచ్చి గ్రామాల్లో తిరుగుతూ మా స్కూల్లో మంచిగా చదువు చెప్తాం తక్కువ ఫీజులు ఉంటుందని చెప్పి పిల్లలను జాయిన్ చేసుకోవడం జరుగుతుంది. ఆతరువాత పాఠశాలలో నర్సరీ నుండే వేలకు వేలు ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు విద్యా అంగట్లో వ్యాపారంగా చేస్తున్నారని ధ్వజమెత్తారు.అడ్మిషన్ ఫీజ్,పుస్తకాలు,యూనిఫాంపేర మరో రకంగా దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. పాఠశాలలకు హాస్టల్స్ అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న జిల్లా కేంద్రంలోని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల ఫీజులు దోపిడిని అరికట్టి,అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమములో యుఎస్ ఎఫ్ ఐ,రాష్ట్ర సహాయ కార్యదర్శి వామనుపల్లి రంగస్వామి,పిడిఎస్ యు,జిల్లా అధ్యక్షుడు హరీష్,ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేశ్, ఏఐఎస్ఎఫ్,జిల్లా ఆర్గనైజర్ ప్రవీణ్, నవీన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

మారేడు శివశంకర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి

నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 14
రాష్ట్ర ప్రభుత్వం దారిద్రా రేఖానికి దిగున జీవిస్తున్న పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులను అమలు చేయాలని సిఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ కోరారు.
జిల్లా కేంద్రంలో ప్రవేట్ ఫంక్షన్ హాల్లో మాట్లాడుతూ 2024 నూతన తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నికల ముందు ఇచ్చిన



హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంబించిన విధానాలను అనుసరించకుండా నిర్లక్ష్యం చేయకుండా,వెంటనే నూతన రేషన్ కార్డులు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని రేషన్ కార్డు ఉంటేనే అన్నిటికీ అర్హతలు క్యాస్ట్ ఇన్కమ్ కొరకు, నూతన పెళ్లయిన వధూవరులకు, ఆరోగ్యశ్రీ వర్తించాలన్న, నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలన్నా ప్రతి ఒక్క దానికి అనుసంధానమైనది రేషన్ కార్డు అందుకనే కాంగ్రెస్ గవర్నమెంట్ గుర్తించి నూతన రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు, గత ప్రభుత్వ పాలనలో పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రేషన్ కార్డు ఇచ్చి పేద ప్రజలకు ఆదుకోవాలని మారేడు శివ శంకర్ పేర్కొన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఏకాంబరం, బాల పిరు , పి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు,

## అలోడినియా ( న్యూరోపతి నొప్పి ) మనిషి జీవనశైలిపై ప్రభావం తీవ్ర చూపుతుంది

– డాక్టర్ శ్రీరామ్

సోమాజిగూడ,జూన్14(ప్రజాజ్యోతి) :
న్యూరోపతిక్ నొప్పి జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని డాక్టర్ శ్రీరామ్ అన్నారు. ఈ మేరకు సోమాజిగూడ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ సమస్య శరీరం మెదడు మధ్య సందేశాలను తీసుకెళ్లే నరాలలో సమస్యగా ప్రారంభమవుతుందన్నారు. ఈ నొప్పి కేంద్ర నాడీ వ్యవస్థ లోపాలు, మధుమేహం ఇతర పరిస్థితుల కారణంగా ఏర్పడుతుందన్నారు. వెన్నుముక, మెదడు భాగాలకు అనుసంధానమైన ప్రాంతంలో ఈ నొప్పి ఎక్కువగా కనిపిస్తుందన్నారు. ఈ నొప్పి చాలా తీవ్రంగా ఉంటుందని, పొడిచనట్లుగా, కాలినట్లుగా, కాల్చినట్లుగా ఉంటుందని అన్నారు. కొన్ని సార్లు కరెంటు షాక్



కొట్టినట్లు, సూదులతో గుచ్చినట్లు ఉంటుందన్నారు. ఈ నొప్పితో బాధపడేవారిని ముట్టుకున్నా చాలా ఇబ్బందికి గురవుతుంటారన్నారు. దీనినే వైద్యశాస్త్ర పరంగా అలోడినియా అంటారన్నారు. అలడోనియా, హైపరాల్జీసియా అని రెండు రకాలుగా ఇది ఉంటుందని, అలోడినియా సమస్య ఉన్నవారిలో చిన్నపాటి స్పర్శకు ఇబ్బందికి గురవుతారని, జుత్తు దువ్వినా నొప్పిని కలిగి ఉంటారన్నారు. హైపరాల్జిసియాలో అంతర్గతంగా ఉన్న నొప్పిని పెంచుతుందని, చిన్న గాయాలైన తీవ్రమైన నొప్పిని కలిగిస్తుందన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో తిమ్మిరి, జలదరింపు, బలహీనత లక్షణాలు ఉంటాయన్నారు. మద్యపానం, మధుమేహం, కేంద్ర నాడీ వ్యవస్థలో తలెత్తే రుగ్మతలు ఇందుకు కారణమని దీనికితోడు కీమోథెరపీ మందులు, గాయం, శస్త్రచికిత్స, కణితుల సైతం నరాల నొప్పికి కారణమవుతాయన్నారు. తగిన విశ్రాంతి తీసుకోవడంతోపాటు వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలన్నారు. ఖచ్చితమైన చికిత్స కోసం వైద్యుడి సలహా ఎంతో మేలని అన్నారు.

# విద్యుత్ కొనుగోళ్లపై నోటీసులు

**మొదటిపేజీ తరువాయి..**

రాకపోతే కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న విషయంపై ఆశక్తి రేపుతోంది. గడువును పొడిగిస్తుందా? లేక సమన్లు జారీ చేస్తుందా? అన్నది తెలియాలంటే మరో 24 గంటలు ఆగాల్సిందే. కాగా మూడు అంశాల విచారణ కొనసాగుతోందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నోటీసుల్లో పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ఎ÷–లాంట్లపై విచారణ కొనసాగుతోందని అన్నారు. టెండర్ల ప్రక్రియ లేకుండా ఒప్పందాలు జరిగాయని, 25 మందికి నోటీసులు ఇచ్చామని నరసింహారెడ్డి పేర్కొన్నారు. కాగా మాజీ సీఎం కేసీఆర్ మాత్రం ఇంకా సమాధానం ఇవ్వలేదని, సమయం కావాలని కోరారని వివరించారు. మాజీ సీఎండీ, ప్రస్తుత సీఎండీలతో సమావేశం అయ్యామని తెలిపారు. సోమవారం మాజీ సీఎండీ ప్రభాకర్ రావు, నాటి ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ చందాతో సమావేశం అయ్యామని నరసింహా రావు వివరించారు. మూడు నిర్ణయాలు



అప్పటి ప్రభుత్వం మాత్రమే తీసుకుందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహా రెడ్డి పేర్కొన్నారు. జెన్‌కోకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఎస్కే జోషి, అరవింద్ కుమార్‌లతో మంగళ వారం సమావేశం అయ్యామని చెప్పారు. అరవింద్ కుమార్ అప్పుడే రేగ్యులేటరీ కమిషన్‌కు లేఖ రాశారని, అయితే పట్టించుకోలేదని అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగినప్పుడు కేంద్రానికి అధికారం ఇవ్వాలని, అయితే రెండు రాష్ట్రాల ఒప్పందంతో ఛత్తీస్‌ఘడ్‌కు అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. భారీగా నిధులు ఖర్చు చేసి పవర్ కొనుగోలు చేశారని, మొత్తం ప్రక్రియలో ఎంత నష్టం అనేది తేల్చాల్సి ఉందని నరసింహా రెడ్డి పేర్కొన్నారు. ఇక భద్రాద్రిలో సబ్ క్రిటికల్ టెక్నాలజీని పెట్టారని, అంతటా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ పెట్టారని నరసింహా రెడ్డి వివరించారు. యాదాద్రిలో నామినేషన్ బేస్‌లో ఇచ్చారని, ఇంకా పూర్తి కాలేదని అన్నారు. ఆగస్టు వరకు ఒక లైన్ అందుబాటులోకి వస్తుందని అంటున్నారు కానీ రైల్వేలైన్ వెయ్య లేదని పేర్కొన్నారు. అధికారుల నుంచే కాకుండా ప్రముఖుల నుంచి కూడా సమాచారం తీసుకుంటున్నా మని అన్నారు.

# ఉక్రెయిన్ వివాదంపై శాంతియుత పరిష్కారం

**మొదటిపేజీ తరువాయి..**

శిఖరాగ్ర సదస్సు సందర్భంగా మోడీ, జెలెన్స్కీని కలిశారు. భారతదేశం మానవ–కేంద్రీకృత విధానాన్ని విశ్వసిస్తుందని కూడా ప్రధాన మంత్రి జెలెన్స్కీకి చెప్పారు. ఉక్రెయిన్‌లో పరిస్థితి, క్రెయిన్–రష్యా యుద్ధం విషయంలో పశ్చిమదేశాల ఒత్తిడిని అధిగమించి, భారత్ స్వతంత్ర వైఖరిని ప్రదర్శించింది. చర్చలు, దౌత్యమార్గాల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచిస్తూనే.. రష్యా వ్యతిరేకంగా ఐరాసలో జరిగిన ఓటింగ్‌కు



స్విట్జర్లాండ్‌లో జరగనున్న శాంతి సదస్సుపై ఇరువురు నేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.
లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారి విదేశీ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్రమోదీ వరుస సమావేశాలతో బీజీగా ఉన్నారు. ఇటలీ వేదికగా జరుగుతోన్న జీ7 దేశాల సదస్సులో భారత్ ఆహ్వానిత దేశంగా పాల్గొంది. ఈసందర్భంగా జీ7 దేశాల అధినేతలతో ఆయన వరుస ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొంటున్నారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మేక్రాన్‌తో సంభాషించారు. అలాగే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, మోదీ మధ్య కూడా భేటీ జరిగింది. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఉ పలుమార్లు దూరంగా ఉంది. ఇదిలాఉంటే.. ప్రస్తుత సమావేశంలో పుతిన్ సేనలతో జరుగుతోన్న ఘర్షణకు సంబంధించి పలు అంశాలను మోదీకి జెలెన్ స్కీ వివరించినట్లు సమాచారం. ఇక ఈ జీ7 సదస్సులో ఈ యుద్ధం గురించే చర్చ జరిగింది. ఫ్రీజ్ చేసిన రష్యన్ ఆస్తుల్ని ఉపయోగించి ఉక్రెయిన్‌కు 50 బిలియన్ల డాలర్లు రుణం ఇచ్చేందుకు అమెరికా ప్రతిపాదన చేసింది. దీనికి సభ్యదేశాలు తమ అంగీకారం తెలిపాయి. రక్షణ, అంతరిక్ష, విద్య, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా మోదీ , మేక్రాన్ చర్చలు జరిపారు. దాంతోపాటు పలు కీలక విషయాలపై తమ మధ్య చర్చ జరిగినట్లు మోదీ వెల్లడించారు.

# మూడు నెలల ఎత్తిపోతలకు ఇన్నివేల కోట్లు ఖర్చా



**మొదటిపేజీ తరువాయి..**

అడిగింది. ప్రాణహిత–చేవెళ్ల నిర్మాణంపై ఐదుగురు సభ్యుల కమిటీ ఇచ్చిన నివేదికను తమకు అందించాలని సూచించింది. రిటైర్డ్ ఇంజినీర్లు ఇచ్చిన రిపోర్ట్ ను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలపై విచారణకు హాజరైన వారి నుంచి జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ అఫిడవిట్లు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నివేదికలు 27న అందనున్నాయి. ఇప్పటికే ఇంజినీర్లు, పలు నిర్మాణ సంస్థలకు సంబంధించి ప్రతినిధులను కమిషన్ ప్రశ్నించింది. వచ్చే నెల 7న ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూపీఆర్, సీఎస్ఎంఆర్ఎస్ నివేదికలు కమిషన్ కు అందనున్నాయి. ప్రధానంగా ఆర్థిక అంశాలపైనే దృష్టి సారించిన కమిషన్ ప్రతి అంశాన్నీ ప్రశ్నిస్తోంది. వాళ్లు ఇచ్చే వివరణను అఫిడవిట్ల రూపంలో తీసుకోనుంది

# మీడియా రంగంలో... రామోజీరావు సేవలు మరువలేనివి

–రామోజీరావు పేరిట అవార్డు నెలకొల్పాలి
–ప్రభుత్వానికి జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి

హైదరాబాద్(ప్రజాజ్యోతి):
మీడియారంగంలో అగ్రగామిగా నిలిచిన దివంగత రామోజీరావు ఉన్నత విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించిన అక్షర యోధుడని పలువురు సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టు సంఘాల నేతలు కొనియాడారు. వివిధ రంగాలతో పాటు మీడియా రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. రామోజీరావు మరణం మీడియా రంగానికి జర్నలిజానికి తీరని లోటని పేర్కొంటూ ఆయనకు పలువురు పాత్రికేయులు ఘనంగా నివాళు లర్పించారు. శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే), హైదరాబాద్ జర్నలిస్టుల యూనియన్(హెచ్ యూజే)ల ఆధ్వర్యంలో అక్షరయోధుడు, ఈనాడు మీడియా సంస్థల అధినేత దివంగత రామోజీరావు సంతాప సభలో పలువురు సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు. సీనియర్ పాత్రికేయుడు, హాస్య బ్రహ్మ శంకర్ నారాయణ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం,హెచ్ యూజే కార్యదర్శి జగదీష్ తదితరులు పాల్గొని రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ





సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశవ్యాప్తంగా మీడియారంగాన్ని విస్తరించి ఎంతో మంది జర్నలిస్టులను తయారు చేసిన ఘనత రామోజీరావుకే దక్కిందని అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం, ఎంచుకున్న ప్రతీ రంగం విజయవంతమై చాలా మందికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. తన మీడియా సంస్థల ద్వారా విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించిన రామోజీరావు భవిష్యత్ తరాల పాత్రికేయులకూ ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. మీడియా రంగంలో మహోన్నత వ్యక్తిగా ఎదిగిన రామోజీరావు పేరిట రాష్ట్ర ప్రభుత్వం అవార్డు నెలకొల్పి ప్రతి సంవత్సరం ఉత్తమ జర్నలిస్టుకు అవార్డు ఇవ్వాలని జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాగా సభలో అందరూ దీనిని ఏకగ్రీవ తీర్మానంగా ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని అన్నారు. ఈ సంతాప సభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, కార్యదర్శులు ఈ. చంద్రశేఖర్, తన్నీరు శ్రీనివాస్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, నాయకులు రఘు, విజయానం దరావు, నాగవాణి, యర్రమిల్లి రామారావు,అంజిరెడ్డి,గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొని రామోజీరావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## నిజమైన సేవకుడు అహంకారంతో ఉండడు

**మొదటిపేజీ తరువాయి..**

దీంతో మోహన్ భగవత్ వ్యాఖ్యలు తీవ్ర సంచలనం సృష్టించాయి.అయితే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ శనివారం భేటీ కానున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం వీరిద్దరు భేటీ కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకోనుంది. వీరిద్దరి మధ్య లోక్‌సభ ఎన్నికల ఫలితాలతోపాటు యూపీలో ఆర్ఎస్ఎస్ విస్తరణ తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశముందని తెలుస్తుంది. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ కేవలం 240 స్థానాలనే గెలుచుకొంది. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు టీడీపీ, జేడీ(యూ) తదితర పార్టీల మద్దతు అవసరమైంది. ఇక 2014,2019 ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మార్క్ అంటే.. 272 స్థానాలను మించి బీజేపీ స్వయంగా గెలుచుకుంది.



కానీ ఈ ఎన్నికల్లో బీజేపీ.. తన లక్ష్యం 400 స్థానాలను పెట్టుకున్నప్పటికీ ఆ లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. దీకాక ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలుంటే వాటిలో బీజేపీ కేవలం 33 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఇక ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీ, సమాజవాదీ పార్టీలు 42 స్థానాలను గెలుచుకుంది. అదీకాక ఈ ఎన్నికల వేళ బీజేపీ అగ్రనేతలు గర్వంతో ప్రచారం నిర్వహించారని.. అందుకే ఆ పార్టీకి ఎంపీ స్థానాలకు భారీగా కోత పడిందనే అపవాదు పడింది. మరోవైపు గత ఎన్నికల్లో యూపీలో 62 ఎంపీ స్థానాలను బీజేపీ గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారనే ఓ చర్చ సైతం కొనసాగుతుంది.

## తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

**మొదటిపేజీ తరువాయి..**

కాగా, ఈ ఫలితాల్లో 91.92 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 5, 6 తేదీల్లో ఐసెట్-2024 ఎగ్జామ్ నిర్వహించారు. ఐసెట్ కోసం మొత్తం 86,156 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వీరిలో 71,647 మంది ఉత్తీర్ణులయ్యారు. ఐసెట్ ఫలితాల కోసం అధికారిక వెబ్‌సైట్ క్లిక్ చేయొచ్చు.

## కువైట్‌లో మరణించిన వారి మృతదేహాలు తరలింపు

**మొదటిపేజీ తరువాయి..**

బాధిత కుటుంబాలు ఎయిర్‌పోర్టుకు వచ్చాయి. దాంతో ఆ ప్రాంతమంతా ఉద్విగ్నంగా మారిపోయింది. అలాగే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్రమంత్రి సురేశ్ గోపి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్‌తో పాటు పలువురు విమానాశ్రయంలో ఉన్నారు. మృతదేహాలను తరలించేందుకు భారత వాయుసేన గురువారం రాత్రి ఓ విమానాన్ని కువైట్ చేరుకొంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ప్రభుత్వం.. అక్కడి పరిస్థితుల్ని పర్యవేక్షించేందుకు, మృతదేహాలను సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు కేంద్రమంత్రి కీర్తివర్ధన్‌ను అక్కడకు పంపింది. మృతుల్లో 23 మంది కేరళవాసులు కాగా.. ఏడుగురు తమిళనాడుకు చెందిన వారు ఉన్నారు. ఏపీకి చెందినవారు ముగ్గురు. ఒక కర్ణాటక వ్యక్తి ఉన్నారు. మిగిలిన వారు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు. దాంతో కొచ్చి తర్వాత ఈ విమానం ఢిల్లీకి వెళ్లనుంది.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967